K. YUGANDHAR SHETTY
Cell: 9848823838
7207047149
VASAVI EXPRESS
INTERNATIONAL COURIERS & LOGISTICS
E-mail: yuga792@gmail.com
# 7-1-61/8, Daram Karam Road, Beside GHMC Ground, Ameerpet, Hyderabad - 500016, T.S., INDIA

ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

MAHESH KUMAR KOVURY
CELL:9885824338
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MEN'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION,
CHATRINAKA

సంపుటి: 3 సంచిక: 216, పేజీలు - 09
మంగళవారం, నవంబర్ 7, 2023 వెల: 5 రూ/.
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

# బీజేపీ బీసీ సీఎం నినాదం

**- కాంగ్రెస్, బీఆర్ఎస్ వద్ద కౌంటర్ లేదా.?**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ బీజేపీ తాము గెలిస్తే బీసీని సీఎం ను చేస్తామని ప్రకటించింది. తాను అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయకపోవడానికి కూడా అదే కారణం అని టీ బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి ప్రకటించారు. బీసీని సీఎంను చేయాలనుకుంటున్నామని అందుకే కిషన్ రెడ్డి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయాల్సిన అవసరం లేదని హైకమాండ్ ఆదేశించిందని చెబుతున్నారు. ప్రధాని మోదీ పర్యటనలో బీసీ నేతను సీఎంను చేస్తామని భరోసా ఇస్తారు. ఆ బీసీ నేత ఎవరు అన్నది ప్రకటించినా ప్రకటించకపోయినా ఇతర పార్టీల నేతలు మాత్రం బీసీ సీఎం నినాదంపై వీలైనంత వరకూ మౌనం పాటించే వ్యూహంలోనే ఉన్నాయి. ఎక్కువ స్పందిస్తే తమ పార్టీలో కూడా బీసీ ఉద్యమం వస్తుందని అదే జరిగితే బీజేపీకి మేలు చేసినట్లవుతుందన్న ఉద్దేశంతో ఆగిపోతున్నారు.

### బీఆర్ఎస్‌లో బీసీ సీఎం అనే నినానికి చాన్స్ లేదు

భారత రాష్ట్ర సమితిప్రాంతీయ పార్టీ. పూర్తిగా కేసీఆర్ కుటుంబం చేతిలో ఉంటుంది. ఆ కుటుంబం చేతి నుంచి పార్టీ జారిపోయే అవకాశం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో సీఎం అయ్యేది వారే. ఇప్పుడు ఎన్నికల్లో గెలిస్తే కేసీఆర్ సీఎం అవుతారు. తర్వాత కేటీఆర్ అని ఆ పార్టీ నేతలు బహిరంగంగా చెబుతున్నారు. అంతే కానీ బీఆర్ఎస్‌లో మరో నేత ముఖ్యంగా బీసీ నేత సీఎం అయ్యే అవకాశాలే లేవు. అందుకే బీసీ సీఎం నినాదాన్ని బీఆర్ఎస్ అంత సీరియస్ గా తీసుకోలేదు. కుణం కాదు గుణం ముఖ్యమని అమిత్ షా బీసీ సీఎం ప్రకటన చేసినప్పుడు కేటీఆర్ స్పందించారు. తర్వాత ఈ అంశంపై పెద్దగా స్పందించడం లేదు. దీనిపై ప్రజల్లో చర్చ జరిగితే తమకే నష్టమని అనుకుంటున్నారు. అందుకే సైలెంట్ గా ఉంటున్నారు. మొదట్లో శ్రీనివాస్ గౌడ్ వంటి బీసీ నేతలతో కౌంటర్లు ఇప్పించారు కానీ తర్వాత ఆ మాత్రం స్పందన కూడా ఇవ్వడం లేదు.

### కాంగ్రెస్ బీసీ నినాదం వినిపించడం కష్టం

బీసీ సీఎం నినాదంపై కాంగ్రెస్ పార్టీ తరపున రాహుల్ గాంధీ కౌంటర్ ఇచ్చారు. రెండు అంటే రెండు శాతం ఓట్లు ఉన్న బీజేపీ బీసీని ఎలా సీఎంను చేస్తుందని ప్రశ్నించారు. ఇదంతా ఎన్నికల జిమ్మిక్ అన్నారు. అంతే రాష్ట్ర నేతలు ఎవరూ బీసీ సీఎం గురించి మాట్లాడటం 6లో

# కేజ్రీవాల్ అరెస్ట్ అవుతారా.?

**- ఆప్ ఎమ్మెల్యేలతో కేజ్రీవాల్ కీలక భేటీ**

**- ఢిల్లీ సీఎంను ఈడీ అరెస్ట్ చేస్తుందా.?**



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) ఆప్ ఎమ్మెల్యేలతో ఆ పార్టీ జాతీయ కన్వీనర్, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ కీలక సమావేశం నిర్వహించారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో కేజ్రీవాల్‌కు ఈడీ సమన్లు జారీ చేసిన నేపథ్యంలో తాజాగా తన పార్టీ ఎమ్మెల్యేలతో ఢిల్లీ సీఎం భేటీ కావడం సంచలనంగా మారింది. ఈ కేసులో ఇప్పటికే అరెస్ట్ అయి నెలల తరబడి జైలులో ఉన్న ఢిల్లీ మాజీ మంత్రి మనీశ్ సిసోడియాకు బెయిల్ కూడా రాకపోవడంతోపాటు తాజాగా ఈడీ సమన్లు జారీ చేయడంతో అరవింద్ కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేయనున్నారా అనే ఊహాగానాలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలోనే ఎమ్మెల్యేలతో భేటీ జరపడం తీవ్ర ప్రాధాన్యం సంతరించుకుంది. ఆమ్ ఆద్మీ పార్టీ నేషనల్ కన్వీనర్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఆ పార్టీ ఎమ్మెల్యేలతో సోమవారం భేటీ అయ్యారు. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో కేజ్రీవాల్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు గతవారం సమన్లు జారీ చేసిన వేళ ఈ సమావేశం కీలకంగా మారింది. అక్టోబర్ 30 వ తేదీన అరవింద్ కేజ్రీవాల్‌కు నోటీసులు జారీ చేసిన ఈడీ నవంబర్ 2 వ తేదీన విచారణకు హాజరు కావాలని పేర్కొంది. అయితే ఆ రోజు విచారణకు డుమ్మా కొట్టిన కేజ్రీవాల్ ఈడీ ఆఫీస్‌కు వెళ్లకుండా పంజాబ్ సీఎం భగవంత్ మాన్‌తో కలిసి మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో పాల్గొనడం గమనార్హం. ఈ క్రమంలోనే తనకు ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఈడీ అధికారులు నోటీసులు జారీ చేయడంపై కేజ్రీవాల్ స్పందించారు. తనకు ఈడీ పంపిన సమన్లు పూర్తిగా చట్ట విరుద్ధమని తీవ్ర ఆరోపణలు చేశారు. ఇవి కక్షపూరితం, రాజకీయ ప్రేరేపితమని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం చేస్తున్న తీవ్ర ఒత్తిళ్ల కారణంగానే ఈడీ అధికారులు తనకు నోటీసులు జారీ చేశారని విమర్శలు గుప్పించారు. తనకు ఇచ్చిన సమన్లను ఈడీ వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. మధ్యప్రదేశ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొనకుండా తనను అడ్డుకునేందుకే ఇప్పుడు ఈడీ అధికారులు సమన్లు జారీ చేశారని ఆరోపించారు. ఇక ఈ ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఇప్పటికే ఆ రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా ఆమ్ ఆద్మీ పార్టీ రాజ్యసభ ఎంపీ సంజయ్ సింగ్‌లను ఈడీ అధికారులు అరెస్ట్ చేశారు. ఢిల్లీ లిక్కర్ పాలసీకి సంబంధించిన అవినీతి జరిగిందన్న ఆరోపణల కేసులో ఆ రాష్ట్ర సీఎం అరవింద్ కేజ్రీవాల్‌ను ఈ ఏడాది ఏప్రిల్‌లో సీబీఐ అధికారులు దాదాపు 9 గంటల పాటు ప్రశ్నించారు. ఇక వచ్చే ఏడాది జరగనున్న లోక్‌సభ ఎన్నికల్లో కేంద్రంలో అధికారంలో ఉన్న మోదీ సర్కార్‌ను గద్దె దించేందుకు ప్రతిపక్షాలు అన్నీ 6లో

# దొంగలు సీఎంలు కాలేరు

**- రేవంత్‌పై షర్మిల సంచలన వ్యాఖ్యలు**

- రేవంత్ రెడ్డిపై వైఎస్ షర్మిల కీలక కామెంట్లు
- దొంగలు సీఎంలు కాలేరంటూ ఘాటు వ్యాఖ్యలు
- రేవంత్ రెడ్డి కేసును సుప్రీం కొట్టేయలేదని వెల్లడి
- సజ్జల వ్యాఖ్యలకు షర్మిల కౌంటర్లు 6లో





# 9 నుంచి "వై ఏపీ నీడ్స్ జగన్"

**- కలెక్టర్లతో సీఎం జగన్ సమీక్ష, కీలక ఆదేశాలు**

అమరావతి (ప్రశ్న న్యూస్) జగనన్న ఆరోగ్య సురక్ష, వై ఏపీ నీడ్స్ జగన్ రెండు ముఖ్యమైన కార్యక్రమాలపై సీఎం జగన్ సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమీక్షలో సీఎం జగన్ కలెక్టర్లకు, అధికారులకు కీలక సూచనలు చేశారు. జగనన్న ఆరోగ్య సురక్షలో సాధించిన పురోగతి గురించి సీఎంకు అధికారులు వివరించారు. "జగనన్న ఆరోగ్య సురక్ష చాలా ముఖ్యమైనది. వైద్య శిబిరాల నిర్వహణ దాదాపు చివరి దశకు వచ్చింది. 10,032 గ్రామ సచివాలయాల్లో దాదాపు 98శాతం వార్డు సచివాలయాల్లో 77శాతం శిబిరాల నిర్వహణ పూర్తయ్యింది. శిబిరాల్లో గుర్తించిన 6లో

# పాలమూరును నాశనం చేసింది కాంగ్రెస్

**- ఆలోచించి ఓటెయ్యాలన్న సీఎం కేసీఆర్**



దేవరకద్ర (ప్రశ్న న్యూస్) ఎన్నికల్లో ఓటర్లు పరిణతితో ఆలోచించి ఓటెయ్యాలని, అలాంటప్పుడే ప్రజాస్వామ్యం గెలుస్తుందని సీఎం కేసీఆర్ పిలుపునిచ్చారు. దేవరకద్ర బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో ఆయన మాట్లాడారు. ఎన్నికలు రాగానే ప్రజలు గందరగోళానికి గురి కావొద్దని, పార్టీ చేసిన అభివృద్ధి, అభ్యర్థి చరిత్ర అన్నీ చూసి ఓటెయ్యాలని సూచించారు. ఓటును సరిగ్గా వాడితేనే బంగారు భవిష్యత్తు సొంతమవుతుందని స్పష్టం చేశారు. కృష్ణా, తుంగభద్ర నదులు పారే ఈ పాలమూరు జిల్లాను సర్వనాశనం చేసింది కాంగ్రెస్ పార్టీయేనని ధ్వజమెత్తారు. అద్భుతమైన జిల్లాను సమైక్య రాష్ట్రంలో ఘోరమైన స్థితికి తెచ్చారని మండిపడ్డారు. వలసలు వెళ్లి బాధలు అనుభవించిన జిల్లా పాలమూరు అని అన్నారు. గత పాలకులు ఉమ్మడి జిల్లాలో గంజి కేంద్రాలు పెట్టారని, సమైక్య పాలనలో ఉన్న ప్రాజెక్టులను 6లో

# కాంగ్రెస్ తోనే తెలంగాణ భవిష్యత్తు

**- భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు రేవంత్ విజ్ఞప్తి**

- కేసీఆర్ కొడంగల్‌ను దత్తత తీసుకొని చేసిందేమీ లేదన్న రేవంత్ రెడ్డి
- సిరిసిల్ల, సిద్దిపేటను అభివృద్ధి చేసినట్లు కొడంగల్‌ను ఎందుకు చేయలేదని ప్రశ్న
- కొడంగల్‌ను అభివృద్ధి చేసి ఉంటే కేసీఆర్ తనపై పోటీ చేసి గెలవాలని సవాల్



కొడంగల్ (ప్రశ్న న్యూస్) కాంగ్రెస్ పార్టీయే తెలంగాణ భవిష్యత్ అని, రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో నిశ్శబ్ద విప్లవం రాబోతుందని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి అన్నారు. వికారాబాద్ జిల్లా కొడంగల్ లో ఆయన సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని తన నివాసంలో వేద పండితుల ఆశీర్వాదం తీసుకున్న రేవంత్ అనంతరం తన నియోజకవర్గానికి వెళ్లారు. కొడంగల్ హెలీప్యాడ్ నుంచి నేరుగా గడీబాయి శివాలయానికి 6లో

# డీల్ కుదిరింది

**- కాంగ్రెస్‌తో కుదిరిన సీపీఐ పొత్తు**

**- ఇప్పుడు ఒకటే, ఆ తర్వాత రెండు**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తానికి మరో పొత్తు కుదిరింది. అప్పుడెప్పుడో నెల క్రితం పడిన పొత్తు బీజం మొత్తానికి ఓ కొలిక్కి వచ్చింది. సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ మాటల్లో చెప్పాలంటే నెల క్రితం జరిగిన ఎంగేజ్‌మెంట్‌కు ఇప్పుడు పెళ్లి జరిగిందన్నమాట. అయితే ఈ పొత్తులో భాగంగా సీపీఐకి కొత్తగూడెం నుంచి మాత్రమే కాంగ్రెస్ పార్టీ అవకాశం కల్పించటం గమనార్హం. కాగా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రెండు ఎమ్మెల్సీలకు 6లో

# అన్నీ పార్టీల్లో హంగ్ భయం

**- హంగ్ ఎవరికి లాభం ఎవరికి నష్టం.? - హంగ్ వస్తే ఎవరు ఎవరితో జతకట్టనున్నారు.?**

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో ఎన్నికల వేడి తారస్థాయిలో కొనసాగుతోంది. మరో 25 రోజుల్లో పోలింగ్ జరగనుండడంతో డిసెంబర్ 3న పార్టీల భవిష్యత్ తేలిపోనుంది. ప్రస్తుతం అధికార బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ పార్టీల మధ్య త్రిముఖ పోటీ నెలకొంది. గతంతో పోల్చితే ఈసారి మూడు పార్టీలు నువ్వా నేనా అన్నట్లు పోటీ పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. గత తొమ్మిదేళ్లలో పాలనను ప్రజల్లోకి తీసుకెళ్తు మళ్ళీ అధికారం కోసం బీఆర్ఎస్ ఆరాటపడుతుంటే, ఈసారి బీఆర్ఎస్ కు చెక్ పెట్టి తాము అధికారం చేపట్టాలని కాంగ్రెస్, బీజేపీ పార్టీలు శ్రమిస్తున్నాయి. అలాగే ఈసారి సర్వేలు కూడా మిశ్రమ ఫలితాలను ఇస్తుండడంతో అధికారం ఏ పార్టీని వరిస్తుందనేది విశ్లేషకులు సైతం అంచనా వేయలేని పరిస్థితి ఎదురైంది. ఈ నేపథ్యంలో మూడు ప్రధాన పార్టీలను కూడా హంగ్ భయం పట్టుకుంది. ఒకవేళ ఏ పార్టీకి మ్యాజిక్ ఫిగర్ ఫలితాలు రాకపోతే ఎలా అనే ఆందోళన అన్నీ పార్టీలను 6లో



# పార్టీని పరుగులు పెట్టించా

**- ధర్మరక్షణ కోసం పోరాడుతూనే ఉంటా**

**- కరీంనగర్ చరిత్రనే తిరగరాసే టైమొచ్చింది**

**- మీరిచ్చే తీర్పు కోసం రాష్ట్రమంతా ఎదురుచూస్తోంది**



కరీంనగర్ (ప్రశ్న న్యూస్) ధర్మరక్షణ కోసం చివరి శ్వాస దాకా పోరాడుతూనే ఉంటానని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ అన్నారు. కరీంనగర్ అసెంబ్లీకి పోటీ చేస్తున్న ఆయన సోమవారం నామినేషన్ వేశారు. నామినేషన్‌కు ముందు పట్టణంలోని మహాశక్తి ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు చేశారు. మహాశక్తి అమ్మవారు వద్ద నామినేషన్ పత్రాలు పెట్టి విజయం ప్రసాదించాలని కోరుకున్నారు. అనంతరం ఇంటికి చేరుకుని తన తల్లి కాళ్లకు నమస్కరించి ఆశీర్వాదం తీసుకున్నారు. ఆ తర్వాత పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అక్కడే ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో మాట్లాడిన సంజయ్ ప్రతి ఒక్కరూ ఛత్రపతి శివాజీలా, ఝాన్సీ లక్ష్మీబాయిలా బయటకు వచ్చి తమను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి హోదాలో కేసీఆర్ నియంత పాలనకు వ్యతిరేకంగా తాను రాష్ట్రవ్యాప్తంగా పర్యటనలు చేశానని 6లో

# టెన్నిస్ రాష్ట్రస్థాయిలో అర్హత సాధించిన కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు



**మంథని (ప్రశ్న న్యూస్)** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పెద్దపల్లి జిల్లా అధ్వర్యంలో టెన్నిస్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మంథనిలో గల కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు సంజయ్, రామానుజన్, సత్య జిత్, నాగ ప్రజ్వల్, సీరాజ్ హుస్సేన్, సాత్విక్, శక్తి స్వరూప్, అన్విత,రాష్ట్రస్థాయి లో అర్హత సాధించారు. ఈ విద్యార్థులను పాఠశాల యాజమాన్యం అభినదించారు.

# మంథనిలో జరిగిన అభివృద్ధి అంతా లోప భూయిష్టం

**పీజీ కళాశాల లేని నియోజకవర్గ కేంద్రం ఏదైనా ఉన్నది అంటే అది ఒక మంథని మాత్రమే**

**ప్రెస్ మీట్ లో మంథని విద్యార్థి యువత వ్యవస్థాపకులు కొండేల మారుతి**

**మంథని (ప్రశ్న న్యూస్ )** ఈనెల 30న జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయబోతున్న వివిధ పార్టీల అభ్యర్థులు మంథని నియోజకవర్గ క్షేత్రస్థాయి అభివృద్ధి ప్రణాళిక (మేనిఫెస్టో) నివేదిక ప్రజల ముందు ఉంచాలని మంథని విద్యార్థి యువత వ్యవస్థాపక అధ్యక్షులు కొండెల మారుతి అన్నారు సోమవారం మంత్రపురి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పలు అంశాలపై మాట్లాడారు. ప్రజాస్వామ్య వ్యవస్థ రాజ్యాంగం మనకు ప్రసాదించిందని అన్నారు. ఈ వ్యవస్థలో 2023 తెలంగాణ విధాన సభ ఎన్నికల ప్రక్రియకు మనం పోతున్న క్రమంలో పోటీలో పలు రాజకీయ పార్టీల అభ్యర్థులు నిల్చోవడం జరుగుతుందని అన్నారు. అనాదిగా మంథని అసెంబ్లీ నియోజకవర్గం 1952 నుండి భౌగోళికంగా సవిశాలమైందనీ సహజవనరులైన అటవీ సంపద, జల సంపద, అటవీ సంపద, బొగ్గు, ఇసుక ఇత్యాధులు కలిగి ఉన్నా జరగవలసినంత అభివృద్ధి జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధి జరగకపోవడం, పరిశ్రమలు ఏర్పడకపోవడం సామాన్య ప్రజల లోపల అసంతృప్తి జ్వాలను మిగిల్చిందన్నారు. 1952 నాటి ఓటర్లు 2023 నాటి ఓటర్లలోనీ ఆలోచనల్లో, ప్రశ్నించడంలో వ్యత్యాసాలు అన్నది ఉన్నతంగా, అత్యున్నతంగా అత్యంత శ్రేష్ఠవంతంగా ప్రబలుతున్నాయని అన్నారు. ఆశించిన అభివృద్ధి జరగక ప్రజల్లో అసంతృప్తి జ్వాలలు రగులుతున్నవి. అది యదార్థం కూడా. ఈ క్రమంలో అభివృద్ధి ప్రతి చోట జరగలేదన్నది కూడా యదార్థం. మంథని కి రావలసినటువంటి సదుపాయాలు రవాణా సౌకర్యం, విద్య, వైద్యం, జల సంపద రాకపోవడానికి కావలసిన కారణాలు కోకొల్లలుగా ఉన్నాయి. 2023లో ఇప్పుడు పోటీ చేస్తున్న అభ్యర్థులు తమ తమ పార్టీల ప్రణాళిక మేనిఫెస్టోలో, అదే తరహాలో స్థానిక మేనిఫెస్టో మంథని అసెంబ్లీ నియోజకవర్గం క్షేత్రస్థాయి నుంచి ప్రతి అభ్యర్థి పెట్టాలని ఈ వేదిక ద్వారా కోరుతున్నాం. ఇక్కడ పోటీ చేస్తున్న అభ్యర్థులకు మేము ఒక విజ్ఞప్తి చేస్తున్నాం. ఎందుకంటే దాదాపు 35 సంవత్సరాల నుంచి రైల్వే నిర్మాణ ప్రతిపాదన జరిగినప్పటికీ రైల్వే లైన్ నిర్మాణంలో ఎందుకు జాప్యం జరిగిందనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. నియోజకవర్గ కేంద్రమైన, డివిజన్ కేంద్రమైన, మండల కేంద్రమైన, అవిభక్త మునిసిపాలిటీ నుంచి మేజర్ గ్రామపంచాయతీగా మళ్లీ ఇప్పుడు మునిసిపాలిటీగా రూపాంతరం చెందిన మంథని లో పీజీ కళాశాల లేకపోవడం అత్యంత దౌర్భాగ్యం అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పీజీ కళాశాల లేని నియోజకవర్గం ఏదైనా ఉన్నది అంటే అది మంథని మాత్రమే అని ప్రజల నుంచి ఉత్పన్నమవుతున్న ప్రశ్న.ఇక్కడ విద్యావ్యవస్థ అస్తవ్యస్తంగా తయారయింది. అంతా లోపభూయిష్టంగా ఉన్నది. ఇది ఇప్పుడు పోటీ చేస్తున్న అభ్యర్థులను డిమాండ్ చేయడం కాదు. ఇది ప్రజల మనోగతం. ప్రజల గొంతుక, ప్రజల నుంచి వినిపించే ధ్వని వీటితో పాటుగా వైద్యం, సంక్షేమం, నిత్యవసర సరుకులు, రవాణా సదుపాయంతో పాటు ఇప్పటికీ మంథని మారుమూల గ్రామాలకు బస్సులు వెళ్లని పరిస్థితి ఉన్నదంటే ఆశ్చర్యం కలుగుతుంది. ఇప్పుడు పోటీకి వెళు తున్న అభ్యర్థులు అభివృద్ధికి అనుకూలంగా లోకల్ మేనిఫెస్టో రూపొందించి ప్రజల ముందు ఉంచవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. మన నియోజకవర్గంలో ఉన్న అవసరాలు ఏమిటో గుర్తించి అభ్యర్థులు ప్రజల సమక్షంలో తెలియపరచాల్సినటువంటి అవసరం ఉన్నది. అవసరాలను సదుపాయాలను ఒక బులెటిన్ రూపంలో రూపొందించి ప్రతి అభ్యర్థి విడుదల చేయాల్సిన అవసరం ఉన్నది. సామాజిక కోణంలో ప్రశ్నించే వారందరికి పోటీ చేసే అభ్యర్థులు జవాబుదారీగా ఉండవలసిన అవసరం ఉన్నది. మాకు ఏ రాజకీయ పార్టీతో అనుబంధం, పెనుబంధం లాంటివి ఏవీ లేవనీ కొండేల మారుతి అన్నారు. మంథని దశ దిశను ఆదరించే



తటాస్తులుగా ఉన్న వారి తరపున ఈ వేదిక తరపున డిమాండ్ చేస్తున్నామని అన్నారు. జిల్లా కేంద్రం కావాలని ఒక ప్రతిపాదన వచ్చినప్పుడు ఒక నిర్ణీత సంబంధిత యంత్రాంగం అది కనుమరుగు చేసే దశలో అందరూ తటస్థంగా మనకెందుకులే అనుకున్నారు. దాని పర్యావసనం ఇవాళ ఏం జరగాలి, జరిగిందనేది అనేకులు నేడు వాపోతున్నారు. మంథని నియోజకవర్గంలో దాదాపుగా 330 పల్లె సీమలు ఉన్నాయి. ఆయా గ్రామాల వారిగా ఏం చేయాలనుకుంటున్నారు. 1952 నాటి ప్రతినిధులు 83 నాటి ప్రతినిధులు 99 నాటి ప్రతినిధులు 2014, 2018 నాటి ప్రతినిధులు మేం అభివృద్ధి చేశామని అనుకుంటారు. కానీ దీర్ఘకాలికంగా పరిష్కారానికి నోచుకోని పనులు, సదుపాయాలు ఎన్నో ఉంటాయి. లోకల్ మేనిఫెస్టోలో భాగంగా మంథని అసెంబ్లీ నియోజకవర్గం క్షేత్ర అభివృద్ధి ప్రతిపాదనలు అనే విధంగా ఆవిష్కృతం చేయాలని అభ్యర్థులను కోరుకుంటున్నాము.మంథని నియోజకవర్గస్థాయి అభివృద్ధిని కాంక్షించే ప్రగతి పిపాసులతో ఈ రెండు మూడు రోజుల్లో మంథనిలో ఒక రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి మండలాల వారిగా, గ్రామాల వారీగా అందరితో సమిష్టి ఆలోచన చేసి కొన్ని కార్యాచరణలు రూపొందిస్తామని మంథని విద్యార్థి యువత వ్యవస్థాపకులు కొండేల మారుతి అన్నారు.

# ఎమ్మెల్యే శ్రీధర్ బాబు వాహనాన్ని తనిఖీ చేసిన పోలీసులు



**మంథని( ప్రశ్న న్యూస్)** మంథని మండలం ఎక్లాస్ పూర్ చెక్ పోస్ట్ వద్ద ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా పాల్గొనడానికి వెళ్తున్న ఏఐసిసి కార్యదర్శి ,తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మేనిఫెస్టో కమిటీ చైర్మన్ మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్ బాబు వాహనాన్ని పోలీసులు, ఎన్నికల సిబ్బంది తనిఖీ చేశారు. ఎమ్మెల్యే శ్రీధర్ బాబు వాహన తనిఖీకి పూర్తిగా సహకరించారు.

## అభ్యర్థి కోసం కాంగ్రెస్ క్యాడర్ ఎదురుచూపులు..!

**- జోరుగా సాగుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి మదన్ లాల్ ప్రచారం.**



**జూలూరుపాడు (ప్రశ్న న్యూస్)** వైరా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎవరో ఇప్పటివరకు తేలలేదు. దీంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభ్యర్థి కోసం ఎదురుచూస్తున్నారు. బిఆర్ఎస్ అభ్యర్థి బానోత్ మదన్ లాల్ మాత్రం జోరుగా ప్రచారం చేస్తున్నారు. నియోజకవర్గంలో ప్రచారం కొనసాగిస్తూనే వివిధ పార్టీల లోని అసమ్మతి నాయకులను, కార్యకర్తలను బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్నారు. తన ప్రధాన ప్రత్యర్థి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ప్రకటన ఇంతవరకు లేకపోవడంతో నియోజకవర్గంలో కాంగ్రెస్ క్యాడర్లో నెలకొన్న నిరుత్సాహాన్ని పసిగట్టి వారిని తమ వైపు తిప్పుకునే ప్రయత్నం చేస్తున్నారు. వైరా నియోజకవర్గంలో గత రెండు పర్యాయాలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు లేకపోవడంతో ఈసారి కాంగ్రెస్ అభ్యర్థి ఎవరైనా సరే అభ్యర్థిని గెలిపించుకుంటామని ఐదు మండలాల పార్టీ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్, అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు ఘంటాపథంగా చెబుతున్నారు. అభ్యర్థి లేని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు అభ్యర్థి ఎప్పుడు ప్రకటిస్తారా. ప్రచారం ముమ్మరంగా ఎప్పుడు మొదలు పెట్టాలా అన్న ఆలోచనతో నాయకులు ఉన్నారు.

# నాగారంలో ఖాళీ అవుతున్న కాంగ్రెస్

**పుట్ట మధు సమక్షంలో బిఆర్ఎస్ లో చేరిక**

**యువకులకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన**

**బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధు**



**మంథని (ప్రశ్నన్యూస్ )** మంథని నియోజకవర్గంలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధికి, ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై మంథని మండలం నాగారం గ్రామంలోని కాంగ్రెస్ పార్టీకి చెందిన యువకులు భోగె నిశాంత్,తోగరి రాహుల్,ఎరుకల శ్రావణ్ రామగల రాజకుమార్ ఎరుకల ప్రవీణ్ , నస్పూరి సది నస్పూరి అశోక్, నస్పూరి శ్రావణ్, కావటి ప్రదీప్, గాదరవేన పోలురాజు, వినాయక రాథోడ్,నాయకులు ధూపం శ్రీశైలం, దాసరి నారాయణ దాసరి వెంకటస్వామి,నస్పూరి కనకయ్య, కిరణ్, శేఖర్, రమేష్, భూమయ్య, రాజయ్య సోమవారం మంథనిలోని రాజగృహలో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధు గారి సమక్షంలో గులాబీ తీర్థం పుచ్చుకున్నారు.వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు అనంతరం పుట్ట మధుకర్ మాట్లాడుతూ...గత ప్రభుత్వాలు ఏనాడు బీద ప్రజల లను కానీ రైతులను కానీ పట్టించుకున్న దాఖలాలు లేవు.నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు విప్ గా మినిస్టర్ గా పదవులు చేపట్టి ముఖ్యమంత్రికి సన్నిహితంగా ఉన్న ఏనాడు కూడా మంథని నియోజకవర్గ మారుమూల గ్రామాల అభివృద్ధికి నిధులను కేటాయించటంలో కానీ,పేద ప్రజలకు సంక్షేమ ఫలాలను అందించిన దాకాలాలు లేవని ఎద్దేవా చేశారు.గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను అరిగోసల పాలు చేసి పంట పొలాలకు సరిపడ కరెంటు ఇవ్వకపోగా ఎంతో మంది రైతులు అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకునేలా చేశాయి.నాడు ఏ చెరువులో చూసిన చుక్క నీరు కూడా ఉండకపోయేది. అదే ఇప్పుడు తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ పరిపాలనలో రైతులకు ఉచితంగా 24 గంటల కరెంటుతో పాటుగా రైతు అభివృద్ధి కొరకు రైతు బంధు సంవత్సరానికి ఎకరానికి 10,000 చొప్పున కేటాయిస్తూ ఇస్తుంది. ఏదైనా అనివార్య కారణాలవల్ల రైతు చనిపోయిన తన కుటుంబం రోడ్డున పడకూడదని రైతు బీమా కల్పిస్తూ మరణించిన రైతు కుటుంబానికి అండగా ఉండటానికి 5 లక్షల రూపాయల ఇన్సూరెన్స్ను చెక్కును అందిస్తుంది. మిషన్ కాకతీయ ద్వారా నేడు ప్రతి గ్రామంలో ఏ చెరువును చూసినా సముద్రంలో అలలు పొంగినట్టు చెరువులు మతల్లు పరవాళ్ళు తొక్కుతున్నాయి.ఇలా తెలంగాణ ప్రభుత్వం సుపరిపాలన అందించటం చూసి వస్తున్న ఇతర పార్టీ నాయకులు ,యువకులు రానున్న రోజుల్లో రాజకీయంగా మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాగారం గ్రామ ప్రజా ప్రతినిధులు, నాయకులు, యువకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు సిఎం కెసిఆర్ మంథని పాల్గొనే సభాస్థలిని పరిశీలించిన జడ్పీ చైర్మన్ పుట్ట మధు



**మంథని( ప్రశ్న న్యూస్ )** నేడు మంథని లో నిర్వహించనున్న తెలంగాణ సీఎం కేసీఆర్ పాల్గొనే సభ స్థలిని సోమవారం పెద్దపెల్లి జడ్పీ చైర్మన్ మంథని బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధు పరిశీలించారు. సీఎం కేసీఆర్ పాల్గొననున్న సభను 40పుల భారీ బందోబస్తును ఇప్పటికే పోలీసులు ఏర్పాటు చేయగా అధిక సంఖ్యలో పాల్గొన్న ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు పుట్ట మధు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు పల్లెల్లో తిరుగుతూ డబ్బు సంచులతో ప్రజాప్రతినిధులను ప్రలోభాలకు గురిచేసి సంతలో పశువులను కొన్నట్లు కొంటున్నారని ఆరోపించారు. ఈసారి కాంగ్రెస్ అభ్యర్థికి 40 వేల ఓట్లు రావడం కష్టమని జోస్యం చెప్పారు. మంథని ప్రజలు చైతన్యవంతులని కాంగ్రెస్ వారి డబ్బు మూటలకు లొంగరని అన్నారు.

## మంథని లో రాజకీయ మార్పు బీజేపీ తోనే సాధ్యం

**ఎవరు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసిన**

**ఇక్కడ గెలిచేది బీజేపీ పార్టీ నే**

**నామినేషన్ దాఖకలు చేసిన బీజేపీ**

**మంథని ఎమ్మెల్యే అభ్యర్థి చంద్రుపట్ల సునీల్ రెడ్డి**



**మంథని( ప్రశ్న న్యూస్ )** పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలో బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి చంద్రుపట్ల సునీల్ రెడ్డి పట్టణంలోని బిక్షేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు అనంతరం తన నామినేషన్ పత్రాలను మాజీ ఎమ్మెల్యే చంద్రుపట్ల రాం రెడ్డి తో కలసి మంథని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, మంథని ఆర్డిఓ హనుమా నాయక్ కు నామినేషన్ పత్రాలు సమర్పించడం జరిగింది.అనంతరం సునీల్ రెడ్డి మాట్లాడుతూమంథని లో రాజకీయ మార్పు జరగాలి, ఆ మార్పు బీజేపీ పార్టీ తోనే సాధ్యం, ఇంత గొప్ప ప్రాంతాన్ని ఇంత గొప్ప చరిత్ర గల మంథని ప్రాంతకి ఈరోజు నామినేషన్ వేసి రాబోయే కాలంలో ఖచ్చితంగా భారతీయ జనతా పార్టీ తీసుకుపోయి, గత 20 సంవత్సరాలుగా ఈ ప్రాంతం అన్నీ ఉన్నాయని అంగట్లో అన్ని ఉన్న అల్లుని నోట్లో శని అన్నట్లుగా ఎన్నో సహజ వనరులు ఉన్న మంథని ప్రాంతం అభివృద్ధి చెందలేకపోతోంది , మన ప్రాంతం చాలా దెబ్బతిన్నది, ఇంత గొప్ప ప్రాంతాన్ని ఒక జిల్లా కేంద్ర చేసి చుట్టుపక్కల ఉన్న జిల్లా కేంద్రం చేయాల్సి ఉండే, కెసిఆర్ గొప్పగా చెప్పుకునే కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల మంథని ప్రాంతానికి జరిగిన మేలు ఏం లేదని కొద్ది రోజుల క్రితమే దాని డొల్లతనం బయటపడిందని , కార్మికులకు రైతులకు, సరైన న్యాయం జరగాలంటే బిజెపి పార్టీ మంతినిలో తప్పకుండా గెలవాలని నాతో పాటు మూడు సంవత్సరాలుగా పార్టీ కొరకు కష్టపడుతున్న నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ, రానున్న రోజుల్లో మరింత కష్టపడి బిజెపి మంథనిలో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని, మనపై కుట్రలు కుతంత్రాలు చేసిన డిసెంబర్ మూడో మన గెలుపుతో చెంపపెట్టు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ మల్క మోహన్ రావు, కో కన్వీనర్ నాంపల్లి రమేష్ కౌన్సిల్ మెంబర్ కొండపాక సత్య ప్రకాష్, జిల్లా అధికార ప్రతినిధి పోతార వేణి క్రాంతికుమార్, మండలాల అధ్యక్షులు వీరబోయిన రాజేందర్, కోయల్ కార్ నిరంజన్, పిలుమరి సంపత్, జంగాపల్లి అజయ్, పెయ్యల కుమార్, సిరిపురం శ్రీమన్నారాయణ, ములుమురు శ్రీనివాస్, బొమ్మన భాస్కర్ రెడ్డి,ముడతనపల్లి ప్రభాకర్,బూడిద తిరుపతి మీడియా కన్వీనర్ బోయిని నారాయణ మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రి స్వామివారిని దర్శించుకున్న త్రిపుర గవర్నర్



**యాదగిరిగుట్ట (ప్రశ్న న్యూస్)** యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామిని త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి సోమవారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు అర్చకులు, అధికారులు ఆలయ సంప్రదాయం ప్రకారంగా పూర్ణకుంభం స్వాగతం పలికారు. గవర్నర్ దంపతులకు ఆలయ అర్చకులు వేదాశీర్వచనము అందజేశారు. ఆలయ ఈవో గీతారెడ్డి గవర్నర్కు స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. నల్లు ఇంద్రసేనారెడ్డి గవర్నర్ హోదాలో తొలిసారిగా యాదాద్రి స్వామివారిని దర్శించుకున్నారు. అక్టోబర్ 18న త్రిపుర గవర్నర్గా నియమితులైన ఆయన, 26న గవర్నర్గా బాధ్యతలు స్వీకరించారు.

# మాటలకు అందని విషాదం..!!

**- ఎందరో కమ్యూనిస్ట్ లకు మార్గదర్శి సహృదయులు**

**- గుగులోత్ ధర్మ మరణం బాధకరం.. చందర్ రావు**



**జూలూరుపాడు (ప్రశ్న న్యూస్)** ఎందరో కమ్యూనిస్ట్ లకు మార్గదర్శి సహృదయులు సిపిఎం పార్టీ జిల్లా నాయకులు గుగులోత్ ధర్మ మరణం. సిపిఎం పార్టీకి తీరని లోటని జూలూరుపాడు సిపిఎం పార్టీ మండల నాయకులు వల్లమల్ల చందర్ రావు ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ధర్మ మరణ వార్త తెలుసుకొని జూలూరుపాడు మండల కమిటీ ఆధ్వర్యంలో కొత్తగూడెంలో ధర్మ నివాసంలో వారి భౌతికాయానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చందర్ రావు మాట్లాడుతూ గుగులోత్ ధర్మ మమల్ని వదిలివెళ్లిపోయారంటే నమ్మలేక పోతున్నామని, ధైర్యం, సాహసం, పట్టుదల, మానవత్వం, మంచితనం. కలబోత ధర్మ. అటువంటి మహామనిషి, ఎందరో కమ్యూనిస్ట్ లకు మార్గదర్శి సహృదయులు అకాల మరణం చెందడం అత్యంత భాధాకరం వారి మరణానికి చింతిస్తూ వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని భగవంతుణ్ణి కోరుకుంటూ ఆ మహానుబావుడి ఆత్మకు శాంతి చేకూరాలని. మండలం సిపిఎం పార్టీ నాయకులు వల్లమల్ల చందర్ రావు కోరారు.

# 6 గ్యారెంటీ కార్డు పథకాలపై ప్రజల్లో విశ్వాసం నెలకొంది

**కాంగ్రెస్ హయాంలోనే రైతులకు లబ్ధి**

**మంథని మండలం ఖానాపూర్ గ్రామంలో మాజీ ఎంపీపీ నారమల్ల లక్ష్మీరాజం తో 100 మందికి పైగా కాంగ్రెస్ లోకి చేరికలు**

**మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు**



**మంథని( ప్రశ్న న్యూస్ )** కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో కమిటీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలపై ప్రజలకు పూర్తిస్థాయిలో విశ్వాస నెలకొందని కాంగ్రెస్ మేనిఫెస్టో కమిటీ చైర్మన్ ఏఐసీసీ కార్యదర్శి మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ హయంలోనే రైతులకు అన్ని విధాల లబ్ది చేపడుతుందని బాబు అన్నారు సోమవారం మంథని మండలములోని ఖానాపూర్ కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ ఎంపీపీ నారమళ్ళ లక్ష్మీరాజం ఆయన అనుచరులను పార్టీలో చేర్చుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ మేనిఫెస్టో రైతులు యువకులు, మహిళలు నిరుపేదలకు లబ్ది చేకూరేలా రూపొందించామన్నారు. అలాగే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఈసారి ఎన్నికల్లో పట్టం కట్టాలని దృఢ నిశ్చయంతో ఉన్నారన్నారు. మంథని మాజీ ఎంపీపీ నారమళ్ళ లక్ష్మీరాజం 100 మందికి అనుచరులతో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ మంథని మండల శాఖ అధ్యక్షుడు ఐలి రమేష్ ఆధ్వర్యంలో గోపాల్పూర్ చిన్న ఓదాల గ్రామాల్లో గడపగడపకు తిరిగి ప్రచారం నిర్వహించారు. అలాగే మండలంలోని గాజులపల్లి మాజీ సర్పంచ్ అనుగుల కుమారస్వామి తన అనుచరులతో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

# కాంగ్రెస్ పార్టీ గెలుపు తథ్యం



అన్నా సాగర్(ప్రశ్నా న్యూస్) నారాయణపేట్ జిల్లాలోని దామరగిద్ద మండల్ అన్నా సాగర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో ప్రజలు పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా తరలివచ్చి శివకుమార్ రెడ్డి కి ఘన స్వాగతం పలికి గడపగడపకి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బిఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్

**రాంపూర్ కిష్టాపూర్ గ్రామంలో భాజపా అభ్యర్థి మురళి యాదవ్ ఆధ్వర్యంలో భారీ చేరికలు**





**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )** కొల్చారం మండల పరిధిలోని పలు గ్రామాలలో కొంగోడు , నైన్ జలాల్పూర్ , అంసానిపల్లి , రాంపూర్, కిష్టాపూర్, పోతంశెట్టిపల్లి , గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన నర్సాపూర్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి మురళి యాదవ్ ఈ సందర్భంగా రాంపూర్ గ్రామంలో మాజీ సర్పంచ్ సొసైటీ చైర్మన్ ఎంపీటీసీ మమత యాదగిరి, రాంపూర్ గ్రామ ఉపసర్పంచ్ ప్రభాకర్ యాదవ్ ఆధ్వర్యంలో సుమారు 200 పైగా భాజపాలు చేరడం జరిగింది కిష్టాపూర్ గ్రామంలో బూత్ అధ్యక్షులు ఎంచర్ల శేఖర్ యాదవ్, వడ్ల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఇద్దరు సొసైటీ డైరెక్టర్లు ఇద్దరూ వార్డు మెంబర్లు బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి మురళి యాదవ్ సమక్షంలో పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గాని ఇతర రాష్ట్రాల్లో గాని మోడీ యొక్క పథకాలను చూసి ప్రతిపక్ష నాయకులకు గుండెలను పిడిస్తున్నాయి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నుండి ఏ అభివృద్ధి జరగలేదని కేవలం కేసీఆర్ కుటుంబం మాత్రమే అభివృద్ధి చెందిందని నర్సాపూర్ బిజెపి అభ్యర్థి మురళి యాదవ్ పేర్కొన్నారు , తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే బిజెపి పార్టీకి ఓటు వేసి తెలంగాణ రాష్ట్రాన్ని అధికారంలోకి తీసుకురావాలని బిజెపి కార్యకర్తలకు పిలుపునిచ్చారు కాంగ్రెస్ పార్టీ గత 70 సంవత్సరాలు రాష్ట్రాన్ని పరిపాలించిన గాని అభివృద్ధిలో మాత్రం శూన్యం బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రాన్ని పరిపాలించిన గాని అభివృద్ధి అనేది ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉంది ఇటు కాంగ్రెస్ బిఆర్ఎస్ నాయకులకు తగిన బుద్ధి చెప్పి సమయం ఆసన్నమైంది ఇప్పటికైనా తెలంగాణ ప్రజలు ఈ రెండు పార్టీలకు పుట్టగతులు లేకుండా చెయ్యాలని బిజెపి నాయకులకు నర్సాపూర్ బిజెపి అభ్యర్థి మురళి యాదవ్ పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కొల్చారం మండలం భాజపా మండల అధ్యక్షుడు పాతూరి దయాకర్ గౌడ్, రాంపూర్ గ్రామ బిజెపి అధ్యక్షుడు యాదగిరి, బీజేవైఎం మోర్చా అధ్యక్షుడు గ్రామ నర్సింలు, నవీన్,

# దివ్యాంగులకు కొండంత అండగా కేసీఆర్..!!

**బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్ రెడ్డి**



**మెదక్ ప్రతినిధి ( ప్రశ్న న్యూస్ )** తెలంగాణ ఉద్యమంలో దివ్యాంగుల పాత్ర మరువలేనిదని, వారిని గుర్తించినరాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ వారికి కొండంత అండగా నిలిచారని అభ్యర్థి పద్మాదేవేందర్ రెడ్డి అన్నారు. సోమవారం మెదక్ లోని మాయ గార్డెన్ లో నియోజకవర్గ దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన పద్మాదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ... గత ప్రభుత్వాలు దివ్యాంగులను చిన్నచూపు చూశాయని తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ వారి సంక్షేమానికి పెద్ద పీట వేసినట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాలు దివ్యాంగులకు చాలీచాలని పెన్షన్ అందజేయగా... మన ప్రభుత్వం ఇటీవల రూ.4,016 పెంచినట్లు వివరించారు. రాబోయే మన ప్రభుత్వంలో రూ.6, 016 పెంచనున్నట్లు చెప్పారు. దివ్యాంగులకు వినికిడి యంత్రాలు,నడవలేని స్థితిలో ఉన్నవారికి మూడు చక్రాల బ్యాటరీ వాహనాలు, స్కూటీలను అందజేస్తున్నట్లు చెప్పారు. విడుదలవారీగా దివ్యాంగులకు అందరికీ పరికరాలు అందజేయనున్నట్లు తెలిపారు. రాబోయే ప్రభుత్వంలో అర్హత ఉన్న దివ్యాంగులందరికీ పింఛన్లు మంజూరు చేస్తామని చెప్పారు. దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఆడబిడ్డగా ఆశీర్వదించి ఓటేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దివ్యాంగుల సహకార సంఘం చైర్మన్ కేతిరెడ్డి వాసుదేవ రెడ్డి ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్ రెడ్డి, మెదక్ టౌన్ దివ్యాంగుల అధ్యక్షులు %వీణ% నాసీర్, దివ్యాంగుల విద్యార్థుల జేఏసీ చైర్మన్ విజయ్ కుమార్ దివ్యాంగుల సంఘం సభ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నర్సాపూర్ కాంగ్రెస్ టికెట్ గాలిదే

**8 న నామినేషన్ బారీ జన సమీకరణ దిశగా చర్చలు**

**భ ఫాంపై ఆశలు పెట్టుకున్న నేత**

**సుదీర్ఘ కాలం తర్వాత నర్సాపూర్ నుండి తొలిసారిగా బీసీ నేత**



**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )** నర్సాపూర్ సినియర్ కాంగ్రెస్ నేత గాలి జోరు పెంచారు. మెదక్ జిల్లా రాజకీయాల్లో తనదైన ముద్ర వేసుకున్న గాలి అనిల్ కుమార్ దూకుడు పెంచారు. అధిష్టానం తనకు బీఫామ్ ఇవ్వకపోయినా సీ ఫాం ఇస్తుందన్న నమ్మకంతో ఈనెల 8న కాంగ్రెస్ పార్టీ తరఫున నామినేషన్ వేసేందుకు సన్నాహాలు ప్రారంభించారు. సోమవారం నాడు ముఖ్య కాంగ్రెస్ నాయకులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నేతలంతా ఈ సమావేశంలో పాల్గొన్నారు. గత పది ఏళ్లుగా పార్టీ కోసం తీవ్రంగా శ్రమిస్తున్న గాలి అనిల్ కుమార్ కు నర్సాపూర్ కాంగ్రెస్ టికెట్ ఇవ్వాలన్న డిమాండ్ పై తీవ్రంగా చర్చించారు. అధిష్టానం నుండి తనకు సంకేతాలు వచ్చాయని, బీఫామ్ ఇవ్వకపోయినా సీ ఫాంతో నామినేషన్ వేయనున్నట్లు ఆయన అనుచరుల దగ్గర వెల్లడించారు. నర్సాపూర్ కాంగ్రెస్ బరిలో తానే ఉంటానని నమ్మకంగా చెప్పారు. దీంతో బుధవారం నాడు గాలి అనిల్ కుమార్ కాంగ్రెస్ పార్టీ తరఫున నామినేషన్ వేసేందుకు సన్నాహాలు కూడా ప్రారంభించారు. నర్సాపూర్ కాంగ్రెస్ చరిత్రలో సుదీర్ఘ కాలం తర్వాత ఒక బీసీ నేత బరిలో దిగనున్నారన్న సంతోషంలో కాంగ్రెస్ నేతలు జోరు మీదున్నారు. ఈ కార్యక్రమంలోటీపీసీసీ అధికార ప్రతినిధి ఆంజనేయులు గౌడ్, రాష్ట్ర నాయకుడు రవీందర్ రెడ్డి, నర్సాపూర్ మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్ గుప్తా, నర్సాపూర్ ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్, నర్సాపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రిజ్వాన్, కౌడిపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, నర్సాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుర్రాల మల్లేష్ ముదిరాజ్, హత్నూర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు క్రిష్ణ ముదిరాజ్, వెల్దుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, %చీూఖ×% నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీలో చేరికలజోరు

# కార్యకర్తల హుషారు

**-ప్రచారంలో దూసుకుపోతున్న కారు**

**-బ్రహ్మరథం పడుతున్న ప్రజలు**

**- రాష్ట్రంలో మళ్లీ బీఆర్ఎస్ పార్టీ దే హైట్రిక్ విజయం**

**-భారీ మెజారిటీతో మళ్లీ అరెకపూడి గాంధీ నే ఎమ్మెల్యేగా గెలిపించుకొని గులాబీ జెండా ఎగురవేస్తాం**





**శేరిలింగంపల్లి (ప్రజా ప్రశ్న)** హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని గంగారం హుడా కాలనీ సుభాష్ నగర్ కాలనీ, శాంతినగర్ కి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు హఫీజ్ పేట్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గౌతమ్ గౌడ్, చందానగర్ డివిజన్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో శేర్లింగంపల్లి బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే ఆరికపూడి గాంధీ సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధి లోని పలు కాలనీలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీ నాయకులు దొడ్ల రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీలో ఎమ్మెల్యే గాంధీ సమక్షంలో చేరడం జరిగింది.



# గుండె పోటుతో

# సీనియర్ టీబీ ల్యాబ్ సూపర్ వైజర్ మృతి



**ఇబ్రాహింపట్నం (ప్రశ్నాన్యూస్)** రంగారెడ్డి జిల్లా ఇబ్రాహింపట్నం టీబీ యూనిట్ సీనియర్ ల్యాబ్ సూపర్ వైజర్ భానుచందర్ గుండె పోటుతో అకాల మరణానికి గురైన్నాడు. సోమవారం ఉదయం డ్యూటీకి వెళ్ళే సమయంలో చాతిలో నొప్పిగా ఉండడంతో ఇబ్రాహింపట్నం లోని ఆస్పత్రికి వెళ్ళేలోగానే కుప్పకూలడంతో తుదిశ్వాసను వదిలాడని సహోద్యోగులు తెలిపారు. 32 సంవత్సరాలున్న భానుచందర్ కు భార్య, సంవత్సరం వయస్సున్న కుమారుడున్నట్లు సమాచారం. మంచికి మారుపేరుగా అందరితో కలకలుపుగా ఎంతో చలాకీ ఉండేవాడని సహోద్యోగులు తెలుపుచు భానుచందర్ మృతికి వారు తమ ప్రగాఢ సంతాంపం తెలుపుచు ఇలాంటి హృదయ విధారక సమయంలో వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థిస్తు కుటుంబానికి తమ ప్రగాడ సానుభూతిని తెలిపారు.

# నాకు టికెట్ రాలేదని ఎవరు బాధపడొద్దు

**- కార్యకర్తలు ధైర్యంగా ఉండాలి**

**- పార్టీ నిర్ణయానాకి కట్టుబడి ఉందాం**

**- టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు**



**కొత్తగూడెం (ప్రశ్న న్యూస్)** తనకు అసెంబ్లీ టికెట్ రాలేదని కార్యకర్తలు, అభిమానులు బాధ పడొద్దని, పార్టీ నిర్ణయాన్ని గౌరవించి ముందుకు సాగుదామని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు కార్యకర్తలను ఉద్దేశించి ప్రకటన చేశారు. పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పటి నుండి తనకు చేదోడు వాదోడుగా ఉండి నాకు అండగ ఉన్న, కార్యకర్తలకు, అభిమానులకు ధన్యవాదాలు తెలిపారు. నాయకుడు పార్టీ మారి వెళ్లిన కూడ మొక్కవోని ధైర్యంతో పార్టీ మీద అభిమానంతో అధికార పార్టీని ఎదిరించి నాతో పాటు జెండా మోసిన కార్యకర్తల సహకారం ఎప్పుడు మర్చిపోనన్నారు. స్థానిక సంస్థలు, మున్సిపల్, పార్లమెంట్ ఎన్నికల సమయంలో తన వెంట నడిచి తనకు ధైర్యాన్ని ఇచ్చిన కార్యకర్తలు, అభిమానులకు ఋణపడి ఉంటానని ఎవరిని మర్చిపోనని, రాబోయే రోజుల్లో కూడ మీకు అండగా ఉంటానని తెలిపారు. ఎవరు ఏ మాత్రం బాధపడొద్దని కాంగ్రెస్ పార్టీ సముద్రం లాంటిదని పొత్తుల్లో భాగంగా అసెంబ్లీ సీటు సిపిఐ కి కేటాయించిందని ఎవరు నిరాశ పడొద్దని, బాధ పడొద్దని అందరం ఒకే కుటుంబంలా కలిసి ఉందామని విజ్ఞప్తి చేశారు.

# వైరా కాంగ్రెస్ అభ్యర్థిగా మాళోత్ రాందాస్ నాయక్

# ముందే చెప్పిన ప్రజాప్రశ్న



**జూలూరుపాడు (ప్రశ్న న్యూస్)** ఎన్నో దోభూచులాటల నడుమ వైరా అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థిగా మాళోత్ రాందాస్ నాయక్ ను కాంగ్రెస్ అధిష్టానం ఖరారు చేసింది. కొన్ని సంవత్సరాలనుండి కాంగ్రెస్ అభ్యర్థి రేసులో ముందున్న రాందాస్ నాయక్ ఇప్పటికే నియోజకవర్గంలో సుడిగాలి పర్యటనలు చేస్తు అధికార బిఆర్ఎస్ పార్టీ వైఫల్యాలను ఎండగడుతూ తనదైన శైలిలో ముందుకు సాగుతున్నారు. వర్గపోరు తీవ్రంగా ఉన్నపటికీ కాంగ్రెస్ పార్టీ శ్రేణులను కలుపుకుని వెళ్తు నియోజకవర్గంలో ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్నారు. రాందాస్ కు వైరా అసెంబ్లీ టికెట్ కేటాయించడం పట్ల పలువురు నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు

# నిజాంపేట్‌లో బీజేపీ నాయకుల ఎన్నికల ప్రచారం



కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ గెలిపించాలని కోరుతూ సోమవారం ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు నిజాంపేట్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ఓటును అభ్యర్థిస్తూ ముమ్మర ప్రచారం చేశారు. నిజాంపేట్ 10వ డివిజన్లో శక్తి కేంద్రం ఇన్‌ఛార్జ్ ముక్కెర్ల సైదులు, ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొంకి రాము ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు, కారుణ్య వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు దాసి నాగరాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని 80 లక్షల మంది ఎస్సీలు భారతీయ జనతా పార్టీ వైపే ఉన్నారని, దానికి కారణం టిఆర్ఎస్ పార్టీ అన్ని విధాలా వారిని మోసం చేయడమే అని, దళిత బంధు లక్షల్లో ఒకరికి ఇచ్చి డబ్బాలు కొట్టుకోవడం అధికార పార్టీ చేస్తున్న నిర్వాకం అని విమర్శించారు. దళిత బంధు మంజూరు సమయంలో కూడా అధికార పార్టీ ఎమ్మెల్యేలు లంచాల కోసం వారిని ఏ విధంగా హింసించారో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసని తెలియజేశారు. దళితులను రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అడుగడుగునా మోసం చేస్తూనే ఉన్నారని, దళిత ముఖ్య మంత్రి, దళిత బంధు, మూడు ఎకరాలు, ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్ళించడం, ఎస్సీ బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీచేయక పోవడం ఈ విధంగా ఎన్నో సార్లు దళితులను మోసం చేస్తూ వస్తున్నారని దాసి నాగరాజు ఆరోపించారు. అలాంటి బిఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా ఓటేసి భారతీయ జనతా పార్టీకి మద్దతు తెలియజేసి భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్పొరేషన్‌లో ఎలాంటి మౌలిక వసతులు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రజలందరూ దీనిని గమనించాలన్నారు. ఇప్పటివరకు టిడిపి, బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు ఓట్లు వేసి ఎమ్మెల్యేలుగా గెలిపించారని, ఈసారి ప్రజా సంక్షేమం, దేశ భద్రత, అభివృద్ధి కోసం పనిచేసే భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కూన శ్రీశైలంగౌడ్‌ను కమలం పువ్వు గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌కు చేరుకున్న

# అయోధ్య శ్రీరామ మందిర పూజ అక్షతలు

**-స్వాగత కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ ఎం.ఎస్ రాజు**



కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) అయోధ్య శ్రీరామ జన్మభూమి మందిర ప్రాణ ప్రతిష్ట మహోత్సవంలో వినియోగించిన శ్రీరామ అక్షతలు సోమవారం స్వామీజీల ఆధ్వర్యంలో హైదరాబాద్‌కు చేరుకున్నాయి. శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో పలు హిందూ సంఘాల ఆధ్వర్యంలో తీసుకువచ్చిన




అయోధ్య శ్రీరామ అక్షతలకు ఘనంగా స్వాగతం పలికారు. శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ అందించిన ఈ అక్షతలను విశ్వ హిందూ పరిషత్ అధికార ప్రతినిధి శశిధర్‌జీ భాగ్యనగరానికి తీసుకురాగా, ఎయిర్‌పోర్ట్ లో స్వామీజీలు పూజలు జరిపిన అనంతరం కర్మన్ ఘాట్‌లోని హనుమాన్ ఆలయం వరకూ శోభాయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ ఎం.ఆర్.ఎస్. రాజు ఆధ్వర్యంలో ప్రగతి నగర్‌కు చెందిన వెంకటేశ్, సాయి, రవీందర్, సత్య, ధరుణ్ తదితరులు తరలి వెళ్లారు. అంతకు ముందు అల్లూరి సీతారామరాజు విగ్రహ ప్రతిష్టాపన జరిగి ఏడాది పూర్తయిన సందర్భంగా అల్లూరికి జోహార్లర్పించిన అనంతరం శంషాబాద్‌కు బయలుదేరిన వీరికి పలువురు వీడ్కోలు పలికారు.

# ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు సహకరించాలి

**ఎన్నికల వ్యయ పరిశీలకులు ఆశిష్**




**జగిత్యాల(ప్రశ్న న్యూస్)** ఎన్నికల సజావుగా, ప్రశాంతంగా నిర్వహణకు రాజకీయ పార్టీలు జిల్లా య ం ం ( తా ం గా ని కి సహకరించాలని ఎన్నికల వ్యయా పరిశీలకులు ఆశిష్ అన్నారు. కలెక్టరేట్ లోని మీటింగ్ హాల్లో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్, అదనపు కలెక్టర్లతో కలిసి రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు బాధ్యతతో నిర్వహించవలసి ఉంటుందని, ఎన్నికలకు సంబంధించిన రూల్స్, నిబంధనలు ప్రతి ఒక్కరు చదవాలని, ప్రతి విషయం తెలుసుకోవలసి ఉండాలని తెలిపారు. సి విజిల్ అప్ ద్వారా ఫిర్యాదులు చేయవచ్చని అన్నారు. ఏమైనా ఫిర్యాదులు ఉంటే 7780137501 నెంబర్ కు తెలియజేయవచ్చని తెలిపారు. జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాష మాట్లాడుతూ, సి విజిల్ పై జిల్లాలో విస్తృత ప్రచారం నిర్వహించామని, జిల్లాలోని మహిళా సంఘాల సభ్యులు, యువతకు యాప్ పై అవగాహన కల్పించి సుమారు 15 వేల మంది సి విజిల్ యాప్ ను డౌన్లోడ్ చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశం కలెక్టర్ బి ఎస్ లత, అదరపు ఎస్పీ ప్రభాకర్, నోడల్ అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు

# వాసవి అర్బన్ కన్‌స్ట్రక్షన్ కంపెనీకి హైకోర్టు నోటీసులు

**కోమటికుంట ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్లలో అక్రమ నిర్మాణాలపై బీజేపీ ఫిర్యాదు**



కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లిలో గల కోమటికుంట చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో నిర్మాణాలు చేపడుతున్న వాసవి అర్బన్ కన్‌స్ట్రక్షన్ సంస్థకు హైకోర్టు నోటీసులు జారీ చేయడం జరిగిందని స్థానిక బీజేపీ నాయకులు తెలిపారు. 2021 నుండి



వాసవి అర్బన్ కన్స్ట్రక్షన్ చెరువు ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్‌లలో 8, 9 బ్లాక్‌ల నిర్మాణంపై గతంలో బీజేపీ పలుమార్లు కమిషనర్ నుంచి కలెక్టర్ వరకు ఫిర్యాదులు చేసినా మున్సిపల్, ఇరిగేషన్ అధికారులు రెండు కేసులు నమోదు చేయించారు గానీ, నిర్మాణాన్ని అడ్డుకోకపోవడం, కూల్చివేయకపోవడంపై బీజేపీ నిజాంపేట్ అధ్యక్షులు ఆకుల సతీష్ హైకోర్టులో పిల్(డబ్ల్యు.పీ పిల్ 74/2023) వేయడం జరిగింది. దీనిపై హైకోర్టు చీఫ్ జస్టిస్ సోమవారం విచారణ సందర్భంగా బీజేపీ పూర్తి ఆధారాలతో కోమటికుంట చెరువు పరిరక్షణ కోసం కేసు వేయడంతో పరిశీలించిన ప్రధాన న్యాయమూర్తి సంబంధిత అధికారులకు, నిర్మాణ సంస్థకి నోటీసులు జారీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా హైకోర్టు అడ్వకేట్‌లు వెంకటేష్ గౌడ్, అడ్వకేట్ శ్రవణ్‌లతో కలిసి ఆకుల సతీష్ మాట్లాడుతు నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో చెరువుల పరిరక్షణలో భాగంగా అధికారులు చర్యలు తీసుకోకపోవడం, భవన నిర్మాణదారులకి వత్తాసు పలుకుతున్న సందర్భంగా బాచుపల్లి వాసవి అర్బన్ కన్స్ట్రక్షన్‌పై హైకోర్టులో పిల్ వేయడం జరిగిందని, భవిష్యత్తులో చెరువుల నందు అక్రమ నిర్మాణాలపై కూడా హైకోర్టులో కేసులు వేస్తామని, ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు చెరువుల పరిరక్షణకు అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో అక్రమ నిర్మాణదారులు చెరువుల నందు నిర్మాణం చేస్తే ఇదేవిధంగా హైకోర్టుకి వెళ్లి చెరువులను పరిరక్షించడమే కాకుండా అక్రమ నిర్మాణాలపై కేసులు నమోదు చేయిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ కార్యదర్శి అరుణ్ రావు, కిసాన్ మోర్చా అధ్యక్షులు ప్రసాద్ రాజు పాల్గొన్నారు.

# కర్మాన్ ఘాట్ ఆలయానికి చేరిన అయోధ్య రాములోరి పవిత్ర అక్షింతలు



భడంగ్ పేట్ (ప్రశ్న న్యూస్) అయోధ్య రామాలయంలో సీతారామచంద్రుల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమ పవిత్ర అక్షంతలను అయోధ్య నుండి హైదరాబాద్ లోని కర్మాన్ ఘాట్ హనుమాన్ దేవాలయానికి తీసుకువచ్చారు. సోమవారం ఉదయం 10 గంటలకు అయోధ్య నుండి విమానంలో శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్న పవిత్ర అక్షింతల కళషాలను పహడీషరీఫ్, మల్లాపూర్,



ఏఅర్సీఐ, శ్రీసాయిబాలాజీ హోమ్స్, భడంగ్ పేట్ ప్రధాన రహదారి మీదుగా భారీ ఊరేగింపుగా కర్మాన్ ఘాట్ ఆలయానికి తరలించారు. ఈ కార్యక్రమానికి అడుగడుగున మహిళా భక్తులు హరతులతో నీరాజనాలు పలికారు. ఊరేగింపు సాగుచున్నంత సేపు ఆ ప్రాంత మంతా జైశ్రీరాం అనే నినాధాలతో మారుమ్రోగింది. ఈ కార్యక్రమంలో శ్రీసాయి బాలాజీ హోమ్స్ కార్యకర్తలు శివారెడ్డి, పవన్, భరత్ కుమార్ సంతోజు, ఉదయ్ తదితరులు పాల్గోన్నారు.

# కూకట్ పల్లి నియోజవర్గంలో బిఆర్ఎస్ పార్టీలోకి భారీగా వలసలు

**- కండువా కప్పి పార్టీలోకి స్వాగతించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**

**- కాంగ్రెస్ అభ్యర్థికి పట్టులేదు.. బిజెపి,జనసేన అభ్యర్థి కరువు**

**కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)**మల్కాజ్గిరి ఎంపీగా గెలిచిన రేవంత్ రెడ్డి ప్రజల వద్దకు వచ్చాడా. ? సమస్యలను ఏనాడైనా పరిష్కారం చేశారా? అని ఎమ్మెల్యే కృష్ణారావు ప్రశ్నించారు.కూకట్ పల్లిలో కనీసం ఒక్క డివిజన్లోనైనా కనిపించడా ? అలాంటి నాయకుడికి, కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే తెలంగాణ ఆగమవుతుందని బిఆర్ఎస్ అభ్యర్థి మాధవరం కృష్ణారావు పేర్కొన్నారు..

**- ఫతేనగర్ డివిజన్లో సుడిగాలి పర్యటన**

ఫతేనగర్ డివిజన్లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సుడిగాలి పర్యటన చేశారు. స్థానిక కాలనీ వాసులతో సమావేశం నిర్వహించారు. అభివృద్ధికి ఓటు వేసి అధికార పార్టీకి సంబంధించిన అభ్యర్థిని గెలిపించాలని కోరారు. నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసి మంత్ర ముగ్ధులైన కాంగ్రెస్ బిజెపికి చెందిన 300 మంది కార్యకర్తలు నేతలు టిఆర్ఎస్ పార్టీలో చేరినట్లు ఎమ్మెల్యే కృష్ణారావు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధిని చూసి కాలనీ అసోసియేషన్లు ఏకగ్రీవ తీర్మానాలు చేస్తున్నారు. కూకట్పల్లి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధికి ఆకర్షితులై కాంగ్రెస్ బిజెపి పార్టీలు ఖాళీ అవుతున్నాయని, రోజురోజుకు బిఆర్ఎస్ పార్టీ ఆదరణ పెరిగి బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని అందులో భాగంగానే 300 మంది కాంగ్రెస్ కార్యకర్తలు గులాబీ కండువా కప్పుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి కనీస అవగాహన లేదని, బిజెపి జనసేన పార్టీలకు అభ్యర్థులు కరువయ్యారని టిఆర్ఎస్ అభ్యర్థి దుయ్యబట్టారు. మరోవైపు అభివృద్ధిని ఓర్వలేక కాంగ్రెస్ పార్టీ బిజెపి పార్టీ గులాబీ పార్టీ అధినేతను విమర్శించడంవిడ్డూరమన్నారు. 60 ఏళ్ల పాలనలో చేయని అభివృద్ధిని కేవలం 10 ఏళ్ల పాలనలోనే కేసీఆర్ నిర్వహించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాధవరం కృష్ణారావుకు చర్చి ప్రతినిదుల మద్దతు. బోయినపల్లి డివిజన్

అంజయ్యనగర్ చెందిన క్రిష్టియన్లు, రిటైల్ మార్కెట్ చైర్మెన్ మక్కాల సత్యనారాయణ ఆధ్వర్యంలో కూకట్పల్లి టీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును కలసి మద్దతు ప్రకటించారు. క్లిష్టరులో మిష్టి అంజయ్యనగర్ చర్చి సభ్యులైన 150 మంది ఎమ్మెల్యే కార్యంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి పూలమాల వేసి తమ మద్దతును ప్రకటించి ప్రార్ధనలను చేశారు. ఈ సందర్భంగా మక్కల సత్యనారాయణ మాట్లాడుతూ తన తండ్రి బిజెపి నర్సింహ చర్చి నిర్మాణానికి స్థలం కేటాయిస్తామని చెప్పారు. ప్రసుత్తం తండ్రి ఇచ్చిన మాటను



నిలబెట్టుకునేందుకు వంద గజాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. కాగా మాధవరం కృష్ణారావు చేసిన అభివృద్ధి, సంక్షేమ పధకాలను దృష్టిలో ఉంచుకుని వారు ఎమ్మెల్యేను కలిపించాలని ఆయనకు తమ మద్దతు ప్రకటిస్తామని చెప్పడంతో ఆయనను కలిసి మద్దతు తెలిపారు. ఎంఎల్ఏ అభ్యర్థి పై ఉన్న అభిమానంతో కలసి మద్దతు ప్రకటించడం చాలా సంతోషంగా ఉందని చెప్పారు. నిరంతరం ప్రజా సేవలో ఉండే మాధవరం కృష్ణారావు ముచ్చటగా మూడవసారి హైట్రిక్ విజయం సాదించడం కాయం అన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ పీటర్ ప్రయర్ మీర్ జైన్ నర్సింహా రాజు వెంకటికొండ రావు తదితరులు పాల్గొన్నారు. అనమాని,భాస్కర్, అమీరు జైన్, నరసింహ,బి సమ్మర్, గోవిందరాజ్, సెల్వరాజ్, రవి,వెంకట్రావు, కొండలరావు, సూరిబాబు, దాసు, వెంకటేశ్వరరావు

# ఈసారి సెంటిమెంట్ వర్కవుట్ అవుతుందా.?

**- సెంటిమెంట్ ను కమ్ముకుంటే గెలవగలరా - ప్రజల్లో సెంటిమెంట్ అంశం మసకబారిందా**

**- ప్రజలు గతం కంటే ఉత్తేజితులై విచక్షణతో ఆలోచిస్తున్నారు.**

**- ప్రజలు ఏ పార్టీని తిరస్కరించక పోవడంతో ఏ పార్టీకి పూర్తి స్థాయి మద్దతు వచ్చే అవకాశాలు తక్కువే**

**- సెంటిమెంట్ అస్త్రన్ని ప్రయోగించినప్పటికి ప్రజలు నమ్మి ఓట్లు వేసే గ్యారంటీ లేదు.**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో ప్రస్తుత పరిస్థితి ఒక సవాలుగా మారింది. ఈ సారి జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కేవలం విజయాన్ని పొందేందుకు ఓట్లను సంపాదించడానికి నాయకులకు కేవలం సెంటిమెంట్‌పై ఆధారపడటం సరిపోకపోవచ్చు. క్షేత్ర స్థాయిలో ప్రజలు గతం కంటే ఉత్తేజితులై ఇప్పుడు మరింత విచక్షణ కలిగి ఉన్నారు. నాయకుడికి గుడ్డిగా మద్దతు ఇవ్వాలనే ఆలోచనలు ప్రజల్లో మసకబారి పోయాయి. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో చెప్పుకోదగ్గ ప్రయత్నం చేస్తే తప్ప నేతల జాతకాలు మారకపోవచ్చని తెలుస్తోంది. 2018లో బీఆర్ఎస్ వంటి సెంటిమెంట్‌ను కలిగి ఉన్న పార్టీలు కూడా ఆ సెంటిమెంట్‌ను తిరిగి పొందడం ఇప్పుడు చాల కష్టంగా మారింది. వారు సెంటిమెంట్‌తో ప్రయత్నాలు చేసినప్పటికీ, ప్రజలు వెంటనే వారిని విశ్వసించి ఓటు వేస్తారని గ్యారంటీ కూడా లేదు. ప్రస్తుతం సెంటిమెంట్‌ను రెచ్చగొట్టడం ఉత్కంఠగా కనిపిస్తుండగా, కాంగ్రెస్ పార్టీ కూడా ఇదే పరిస్థితిని ఎదుర్కొంటోంది. అంతర్గత అనైక్యత, నాయకత్వ వైఖరి, ఫిరాయింపులు వంటి సమస్యలు వారి అవకాశాలకు ఆటంకం కలిగించాయి. అయితే ఈ సారి కాంగ్రెస్ అయిన బీఆర్ఎస్ అయినను ప్రజలు మాత్రం సెంటిమెంట్‌పై ఆసక్తి చూపడం లేదు. వ్యక్తిగతంగా అభ్యర్థులపై ఎక్కువ దృష్టి పెడుతున్నారు. ఏ ఒక్క పార్టీకి తిరుగులేని మద్దతు లేదని సర్వేలు నిలకడగా చెబుతున్నాయి. ప్రజలు ఏ పార్టీని పూర్తిగా తిరస్కరించడం లేదని



రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. తెలంగాణ తీసుకురావడంలో ఏ పార్టీ చారిత్రాత్మక పాత్ర పోషించినను, అధికార గతిలో మార్పు కనిపిస్తోంది. నాయకులు కేవలం గత విజయాలపై ఆధార పడకుండా కష్టపడి పనిచేసి ప్రజల విశ్వాసాన్ని పొందితే తప్ప మళ్లీ గెలిచే అవకాశాలు కనిపించడం లేదు. అయితే ఈ సారి ఎన్నికల్లో సెంటిమెంట్ పట్ల ప్రజలు ఆసక్తి చూపకపోవడంతో ఏ పార్టీది గెలుపో మరి కొన్ని రోజులు వేచి ఉండాల్సిందే.

# మైనంపల్లికి ఓటేస్తే చిక్కడు దొరకడు

**ఆడబిడ్డగా ఆదరిస్తే అభివృద్ధి చేస్తా**

**మెదక్ బిఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్ రెడ్డి**



**మెదక్ (ప్రశ్న న్యూస్)** మైనంపల్లికి ఓటేస్తే చిక్కడు దొరకడని, ఆడబిడ్డగా ఆదరించి నన్ను గెలిపిస్తే నియోజకవర్గ అభివృద్ధి తో పాటు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ కష్టసుఖాల్లో పాల్పంచుకుంటానని మెదక్ బి ఆర్ ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్ రెడ్డి అన్నారు. రామయంపేట మండల పరిధిలోని లక్ష్మాపూర్, కాట్రాల్ , తాండ, దంతపల్లి, బాపనయ్య తాండ, తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు బోనాలు డప్పు చప్పులతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో పద్మా దేవేందర్ రెడ్డి మాట్లాడారు. గతంలో రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచిన మైనంపల్లి నియోజకవర్గ అభివృద్ధిని పట్టించుకోలేక పోగా ప్రజలకు ఏమేరకు అందుబాటులో ఉన్నాడో ప్రజలు ఆలోచించాలని కోరారు. 13 ఏళ్లపాటు నియోజకవర్గ ప్రజల కష్టసుఖాలు తెలుకోకుండా పత్తా లేకుండా పోయిన మైనంపల్లి తన కొడుకును ఎమ్మెల్యేగా చేసేందుకు ఎత్తుకొని వచ్చాడని ఆరోపించారు. నియోజకవర్గపై ఎలాంటి అవగాహన లేని వారు ఎమ్మెల్యే గా గెలిస్తే అభివృద్ధి కుంటుపడుతుందని, ప్రజలు అలోచించి ఓటు వేస్తే అభివృద్ధి చెందుతుదని అన్నారు. కాంగ్రెస్ చెప్పే మాయమాటలు విని మోసపోవద్దని, 11 సార్లు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఏమి అభివృద్ధి చేసిందని ప్రశ్నించారు.

బి ఆర్ ఎస్ 10 ఏళ్ళ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిదని వివరించారు. ముఖ్యమంత్రి కెసిఆర్ అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం వివిధ పథకాల ను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. రైతులకు పంటల సాగుకు 24 గంటల కరెంట్ సరఫరా చేస్తున్నట్లు చెప్పారు. రైతు భీమా, రైతు బంధు పథకాలను ప్రవేశ పెట్టింట్లు చెప్పారు. కల్యాణలక్ష్మి పథకం కింద అడబిడ్డల పెళ్లి కోసం రూ. 1, 00,116 అందచేస్తున్నామని, అధికారంలోకి వస్తే మరింత పెచ్చుకొనున్నామని తెలిపారు. సౌభాగ్య లక్ష్మి పథకం కింద అర్హులైన మహిళలకు రూ. 3,000 పింఛన్ ఇవ్వనున్నాట్లు పేర్కొన్నారు. రామయంపేటలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. 2001 లో ఉమ్మడి రామయంపేట మండలంలో జడ్పిటిసి సభ్యురాలుగా తనకు రాజకీయ జీవితాన్ని అందించిందని, మీరు పెట్టిన మొక్కను అని గుర్తుంచుకొని తనకు ఓటు వేస్తే మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు.

# తిరుమల తిరుపతిలో కుండపోతగా వర్షాలు

**- తిరుమలలో ఎడతెరిపి లేకుండా వర్షం.... అప్రమత్తంగా టీటీడీ**

**- కొండ చరియలు విగిపడే అవకాశాలు...**

**- ఘాట్ రోడ్లలో భక్తులు జాగ్రత్త గా వెళ్లాలి..టిటిడి**

**- తిరుపతి లోనూ లోతట్టు ప్రాంతాలు జలమయం**

**తిరుమల** అకాల వర్షాల కారణంగా తిరుమలలో కుండపోత వర్షం కురుస్తుంది శ్రీవారి దర్శనానికి వెళ్ళిన భక్తులు నానా అవస్థలు పడుతున్నారు టిటిడి పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసినప్పటికీ గదులు కాటేజీలు దొరకని భక్తులకు ఇబ్బందులు తప్పడం లేదు. గదుల నుంచి దర్శనానికి వెళ్లేటటువంటి భక్తులు కూడా వర్షంలోనే తడుస్తూ పరుగులు పెడుతున్నారు. స్వామి వారి దర్శనం ప్రస్తుతం దాదాపుగా ఒక ఆరు నుంచి ఏడు గంటల సమయం పడుతుంది ఎడతెరిపిలేని వర్షం కురుస్తుంద్న నేపథ్యంలో ఆలయంలోకి వెళ్లి స్వామివారి దర్శనం చేసుకుని ఆలయం బయటకు వచ్చిన భక్తులు వర్షంలో తడుస్తూనే వెళ్లాల్సిన పరిస్థితి. ఆలయం చుట్టుపక్కల ప్రాంతాలలో వర్షపు నీటితో నిండిపోయాయి ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తున్న కారణంగానే ఈ పరిస్థితని అధికారులు కూడా చెబుతున్నారు. ఘాట్ రోడ్లలో సైతం కొండకి వెళ్లే భక్తులు జాగ్రత్తగా వెళ్లాలని టిటిడి సూచిస్తుంది గతంలో ఘాట్ రోడ్ల లో కొండ చర్యలు విరిగిపడిన నేపథ్యం లో టీటీడీ కూడా భద్రతను మరింత కట్టు చట్టం చేసింది. మరో రెండు రోజులు పాటు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు ఇస్తున్నటువంటి నేపథ్యంలో మరింత అప్రమత్తంగా ఉండాలని టీటీడీ ఈవో ధర్మారెడ్డి అధికార యంత్రంగానికి ఆదేశాలు జారీ చేశారు. ఇక తిరుమల లో ఆ రకంగా కుండపోత వర్షం కురుస్తుంటే ఆ ప్రభావం తిరుపతిలోనూ తీవ్రంగా ఉంది తిరుపతి పరిసర ప్రాంతాల్లో వర్షపు నీటితో లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. తిరుపతి కలెక్టర్ వెంకటరమణ రెడ్డి, ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి సహాయ చర్యల్లో నిమగ్నమై ఉన్నారు స్థానిక ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తత చేస్తూ చర్యలు తీసుకుంటున్నారు....

# ఐదు రోజులపాటు వర్ష సూచన

**విజయవాడ** తెలుగు రాష్ట్రాలకు వాతావరణ శాఖ హెచ్చరకిలు జారీ చేసింది. రానున్న ఐదు రోజులు తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు పడతాయని వాతావరణ శాఖ తెలిపింది. తెలుగు రాష్ట్రాలకు వాతావరణ శాఖ హెచ్చరకిలు జారీ చేసింది. రానున్న ఐదు రోజులు తెలంగాణలో వర్షాలు పడతాయని వాతావరణ శాఖ తెలిపింది. భారీ నుంచి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. రేపు మోస్తరు వర్షాలు కురుస్తాయని ఆ తర్వాత భారీ వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొంది. ఏపీలోనూ...బంగాళాఖాతంలో ఏర్పడిన ద్రోణి ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ లోనూ వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. ప్రధానంగా బాపట్ల, ప్రకాశం, నెల్లూరు, గుంటూరు, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, ప్రకాశం, కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. ఇప్పటికే తమిళనాడు అంతటా వర్షాలు కురుస్తున్నాయి.

# ఖర్చులకు వెనుకాడుతున్న బీజేపీ, కాంగ్రెస్ అభ్యర్థులు

- ఎన్నికల్లో ఖర్చుదే గెలుపు.. ప్యాకేజీదే హవా
- బీఆర్ఎస్ అభ్యర్థులతో పోటీపడలేక చతికిలపడ్డ ప్రతిపక్షాలు
- మీడియాను ప్యాకేజీలుగా కొంటున్న బీఆర్ఎస్ అభ్యర్థులు
- పత్రికలను దారికి తెచ్చుకోలేకపోతున్న బీజేపీ, కాంగ్రెస్ క్యాండిడేట్లు

**(ఆర్ కె -ప్రశ్న న్యూస్ బ్యూరో)**

తెలంగాణలో ఎన్నికల వేడి రాజుకుంది. దీంతో ఎలక్షన్ బరిలో నిలబడ్డ అభ్యర్థులు ప్రచారంలో దూసుకెళ్తున్నారు. ఇదే సమయంలో కొంతమంది అభ్యర్థులు ఎంత ఖర్చైనా వెనుకాడటం లేదు. అయితే ఇదంతా అధికార పార్టీ బీఆర్ఎస్ అభ్యర్థుల గురించే. మరికొందరు మాత్రం చిల్లి గవ్వ తీయకుండానే గెలవాలని పగటి కలలు కంటున్నారు. కాంగ్రెస్ బిజెపి పార్టీలో ఎంత ఖర్చైనా భరిస్తాం గెలుస్తాం అని హై కమాండ్ ముందు ప్రగడ్బాలు పలికి టికెట్లు తీసుకున్న అభ్యర్థులు ఇప్పుడు చిల్లర డబ్బులు ఖర్చు పెట్టక చిల్లరగా ఆలోచిస్తున్నారు. కానీ మరోవైపు కాంగ్రెస్, బీజేపీ లాంటి ప్రధాన పార్టీల నేతలు ఖర్చులో వెనుకబడిపోతున్నారు. కార్యకర్తలకు ప్రచారానికి ఖర్చు పెట్టడానికి కూడా వెనుకడుగు వేస్తున్నారు. భోజనం ఏర్పాట్లు కూడా చేయలేక కార్యకర్తలు ఆహారం కోసం అలమటిస్తున్నారు ఏకంగా భోజనాల కోసం కొట్లాడుకున్న సంఘటనలు ఉన్నాయి. ఇప్పటికే 10 ఏళ్లు అధికారం అనుభవించిన బీఆర్ఎస్ పార్టీపై ఇప్పటికే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉంది. అయితే ఆయా అభ్యర్థులు ఎన్నికల్లో మూడోసారి గెలిచేందుకు డబ్బులు విచ్చలవిడిగా వెదజల్లుతున్నారు.

### మీడియాను కొనడంలో బీఆర్ఎస్ ముందంజ..

అధికార పార్టీ అభ్యర్థులు మీడియాను కొనేస్తున్నారు. కార్యకర్తలకు అడిగింది కాగదనకుండా ఇచ్చేస్తున్నారు. ఇక ప్రజలకు కోరుకున్న తాయిలాలను ప్రకటిస్తున్నారు. ఫలితంగా ఖర్చు భారీగా పెడుతున్నారు. కానీ ఈ విషయంలో ప్రతిపక్షాలకు చెందిన అభ్యర్థులు చాలా వెనుకబడే ఉన్నారు. ఈసారి వారికి గెలుపునకు అవకాశం ఉన్నప్పటికీ గులాబీ అభ్యర్థుల స్థాయిలో కాదు కదా, కనీసం దరిదాపుల్లోనూ ఖర్చుకు ఆమడ దూరం ఉంటున్నారు. ఫలితంగా ప్రజలు తాయిలాలు ఇచ్చే అభ్యర్థుల వైపే మొగ్గుచూపుతున్నారు.

### పత్రికలు, ప్రెస్ అండ ఉంటే గెలుపు నల్లేరు మీద నడకే..

చాలా మంది అభ్యర్థులకు నేర చరిత ఉంది. అందులో ఎందరో జైలుకు వెళ్లినవారున్నారు. ఇప్పటికీ సివిల్, క్రిమినల్ కేసుల్లో భాగం అయిన వారూ ఉన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఆయా రాజకీయ నేతలకు, రియల్ ఎస్టేట్ మాఫియాకు ఒక సెక్షన్ మీడియానే ఆయుధం. డబ్బు రాజకీయాలు చేసేవారికి, మీడియాను కొని పర్సులో దాచుకోవడం కొట్టిన పిండే. దీంతో నియోజకవర్గంలో, ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను, పోలీస్ కేసులను తప్పించుకునేందుకు ప్రజా నేతగా, ప్రజల మనిషిగా మారేందుకు ప్రెస్, పాత్రికేయ రంగాన్ని కొంటున్నారు. ఖర్చు ఎక్కువైనా పర్లేదు కానీ తమ మీద ఉన్న వ్యతిరేకత పోవాలి, నాలుగు ఓట్లు రావాలి అన్న లక్ష్యంతో అభ్యర్థులు ముందుకెళ్తున్నారు.

### ఖర్చుకు ఆమడ దూరంగా కాంగ్రెస్, బీజేపీ..

ఈ సందర్భంగా ప్రతిపక్షాల అభ్యర్థులు ఇదే రీతిలో ఖర్చులకు వెనకడుగు వేస్తే అధికార పార్టీ అభ్యర్థులకు కనీసం పోటీ ఇవ్వకుండానే ఓటమి ముటగట్టుకునే అవకాశం ఉన్నట్లు నియోజకవర్గాల్లో పరిస్థితులు స్పష్టం చేస్తున్నాయి. మరోవైపు అధికార పార్టీ అభ్యర్థులు వారి విధానాలతో, నినాదాలతో ఉచిత తాయిలాలు, డబ్బు సంచులు గెలుపోటములను తీవ్రంగా ప్రభావితం చేయనున్నాయి. ఈ మేరకు కాంగ్రెస్, బీజేపీ పార్టీల అభ్యర్థులు ఆ స్థాయిలో ఖర్చును తట్టుకోలేకపోతున్నారు. కొంతమంది పార్టీ ఫండ్ ను కూడా ఖర్చు చేయలేక వెనకేసుకుంటున్నారు. అలాంటి వారికి గెలుపు ఎలా సాధ్యమో హై కమాండ్ కె తెలియాలి.

### డబ్బులు వెదజల్లందే గెలవడం కష్టంగా మారింది..

ఏ నియోజకవర్గంలో అయితే డబ్బులు వెల్లువలా ఖర్చు అవుతాయో, అక్కడ ఆయా అభ్యర్థి గెలిచే అవకాశమే ఎక్కువగా కనిపిస్తోంది. ఈ రేసులో బీఆర్ఎస్ అందరి కంటే ముందే ఉంటుండటం కొసమెరుపు. ప్రస్తుతం అంతా డబ్బు రాజకీయమే నడుస్తోంది. ప్రజలు, పార్టీ కార్యకర్తలు కూడా డబ్బు రాజకీయాలే చేస్తున్నారు. అఖరికి మీడియా కూడా పైసల రాగం తీస్తోంది. ఎక్కువగా ఎవరు ప్యాకేజీ ఇస్తే వారికే తమ మద్దతు అంటూ జై కొడుతున్నాయి. ఈ మూడు ముక్కలాటలో ఏం జరగనుందో త్వరలోనే తేలిపోనుంది. 2023 డిసెంబర్ 3న స్పష్టం అవుతుంది.

## ఒక్క అవకాశం ఇవ్వండి

**- బిఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి**



**హుజురాబాద్:** ఇరవై ఏళ్లుగా చేయని అభివృద్ధి 5సంవత్సరాల్లో చేసి చూపిస్తాను . పేదోళ్ల కళ్ళలో ఆనందమే చూడడం కోసమే కొత్త మేనిఫెస్టో రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ తరఫున పోటీ చేస్తున్న నాకు ఒకఅవకాశం కల్పించాలంటూ బిఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. సోమవారం కమలాపూర్ మండలంలోని గుండేడు, కొత్తపల్లి, కన్నూరు, బీంపల్లి గ్రామాల్లో ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. తెలంగాణరాష్ట్ర ఏర్పాటు నుంచి ఇప్పటివరకు ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అందించిన గొప్ప నాయకుడు కేసీఆర్ అన్నారు. దేశంలోనే ఎక్కడలేని విధంగా రైతు రుణమాఫీ, రైతులకు వ్యవసాయానికి 24గంటలు కరెంటు అందించి రైతుబిడ్డగా పేరుగాంచాడు అన్నారు. గుండేడు గ్రామంలో ఇచ్చిన మాట ప్రకారమే కుల సంఘాల భవనాలతో పాటు గుడులను కట్టించామని అన్నారు. గత 20 సంవత్సరాలుగాఏడుసార్లు ఇక్కడి ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ను గెలిపిస్తే నియోజకవర్గానికి చేసిందేమీ లేదన్నారు. ఉప ఎన్నికల కష్టకాలంలో కూడా గెలిపిస్తే కనీసం రెండున్నర సంవత్సరాలుగా ఒక్కసారి కూడానియోజవర్గానికి రాకపోవడం బాధాకరమన్నారు. నాకు ఒక్క అవకాశం ఇచ్చి గెలిపిస్తే ఐదు సంవత్సరాలలోపు హుజురాబాద్ ను సిద్దిపేట తరహాలో అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు. ఐదుసంవత్సరాలలో హుజురాబాద్ ని అన్ని రకాలుగా అభివృద్ధి చేయకుంటే మరోసారి ఓటు కోసం మీ ముందుకు రానని అన్నారు. గత 15 సంవత్సరాలుగా మీకోసమే సేవసేవ చేస్తున్నానని, ఒక్కసారి ఎమ్మెల్యేగెలిపిస్తే మరింత సేవ చేసుకునే అవకాశం ఇవ్వాలంటూ వేడుకున్నారు. పేదోళ్ల కోసం కేసీఆర్ కొత్త మేనిఫెస్టోను రూపొందించారని అన్నారు. మేనిఫెస్టోలో ముఖ్యంగా రెండు వేల పెన్షన్ 5000 చేస్తామని,వికలాంగుల పెన్షన్ 4000 నుంచి 6వేలకు పెంచనున్న మన్నారు. మహిళల కోసం సౌభాగ్య లక్ష్మి పథకం కింద ప్రతినెల 3000 రూపాయలు ఇవ్వనున్నామని, అలాగే గ్యాస్ సిలిండర్ ని కూడా కేవలం400కే అందిస్తామన్నారు. ఆరోగ్యశ్రీ పథకాన్ని ఐదు లక్షల నుంచి 15 లక్షలకు పెంచనున్నామని, కెసిఆర్ ధీమా ఇంటింటికి భీమా అనే పథకం ద్వారా రేషన్ కార్డు ఉన్న ఇంట్లో ప్రమాదవశాత్తు ఎవరైనామరణిస్తే ఆ కుటుంబానికి 5లక్షలు ప్రభుత్వం తరఫున అందిస్తామన్నారు.వేరువేరుగా జరిగిన కార్యక్రమాల్లో గుండేటి జడ్పిటిసి కళ్యాణి, లక్ష్మణ్ రావు,సర్పంచ్ లక్మన్ రావు, సాంబయ్య గౌడ్, మాజీ సర్పంచ్ తిరుపతి రావు, సత్యనారాయణ రావు, రైతు కమాన్ వయా సమితిఅధ్యక్షుడు శ్రీనివాస్, భీంపల్లి గ్రామ సర్పంచ్ కుమారస్వామి, గ్రామ అధ్యక్షుడు శ్రీనివాస్ లతోపాటు వార్డ్ మెంబర్లు నాయకులు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.పాడి శాలిని రెడ్డి మాట్లాడుతూ....15 ఏళ్లుగా మీ మధ్యలోనే తిరుగుతున్నాం మీ ఆడబిడ్డగా కొంగు చాపి అభ్యర్థిస్తున్న ఒక్క అవకాశం ఇవ్వండి గత 15 సంవత్సరాలుగా మేము ప్రజాసేవ కోసమే మీ మధ్యలోనే తిరుగుతున్నామని ఒక్కఅవకాశం ఇచ్చి మీకు సేవ చేసుకునే భాగ్యాన్ని కల్పించాలంటూ హుజురాబాద్ నియోజకవర్గం అభ్యర్థి కౌశిక్ రెడ్డి సతీమణి శాలిని కోరారు. మీ ఆడబిడ్డగా కొంగు చాపి అభ్యర్థిస్తున్న కావకాశం ఇవ్వమనిప్రాధేయపడ్డారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే బిఆర్ఎస్ పార్టీకి మరోసారి ఓటు వేసి గెలిపించాలన్నారు. బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కౌశిక్ రెడ్డిని గెలిపిస్తే రానున్న రోజుల్లో మరింత ఉత్సాహంతోమీకు సేవ చేస్తూ హుజురాబాద్ నియోజకవర్గం అభివృద్ధి చేస్తామన్నారు.

## భువనగిరి అభివృద్ధి బిజెపితోనే సాధ్యం

**- బిజెపి అభ్యర్థి, గూడూరు నారాయణరెడ్డి**

**యదాద్రి భువనగిరి :** భువనగిరినియోజకవర్గఅభివృద్ధి కేవలం బిజెపితోనే సాధ్యమవుతుందని, ఒక అవకాశం ఇస్తే అభివృద్ధి ఏంటో ఏమిటో చేసి చూపెడతామని బిజెపి అభ్యర్థి కూడా గూడూరు నారాయణరెడ్డిఅన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగాఈ రోజు భువనగిరి మండలం బస్వాపూర్ గ్రామంలో భువనగిరి బి జె పి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరు నారాయణ రెడ్డి భారీ సంఖ్యలో పాల్గొన్న మహిళలతో ర్యాలీ గా వెళ్లి బిజెపి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటికీ తిరిగి ప్రచారం చేశారు.ఈ సందర్భంగా గూడూరు నారాయణ రెడ్డి మాట్లాడుతూ, పైళ్ళ శేఖర్ రెడ్డి అసమర్థత వల్ల భువనగిరి నియోజకవర్గం అభివృద్ధి చెందడంలో కుంటుపడిందని, హైదరాబాద్ కు కూత వేటు దూరంలో ఉండి ఎంతో అభివృద్ధి చెందాల్సిన భువనగిరి నియోజకవర్గం అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతుందని, ఉద్యోగ అవకాశాలు లేక నిరుద్యోగ యువత పెరిగిందని, రెండు పర్యాయాలు ఎమ్మెల్యే అయినప్పటికీ శేఖర్ రెడ్డి భువనగిరికి ప్రభుత్వ డిగ్రీ కళాశాలనీ తేలేకపోవడం అసమర్థ పాలన కు నిదర్శనమని,పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందాల్సిన భువనగిరిలో ఐటీ మరియు ఇతర పరిశ్రమలు రాకపోవడానికి పదేళ్లుగా ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి ప్రజా సమస్యలపై మౌనం వహించడమేనని, ఇసుక , గుట్టలను కబ్జా చేసి స్వలాభం చుసాడే తప్పా ప్రజా సమస్యలను పట్టించుకోలేదని,శేఖర్ రెడ్డి కి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని అన్నారు. బస్వా పూర్ గ్రామ ప్రజలు తమ ఓటు ద్వారా ఎమ్మెల్యేగా ఒక అవకాశం ఇస్తే నిరుద్యోగులకు ఉపాధి కలిగేలా ఇక్కడికి ఐటీ హబ్ ఏర్పాటు చేసి 30వేల మందికి ఉద్యోగాలు కల్పిస్తానని తద్వారా అక్కడ ఇంకా ఇతర సేవలకు 60 వేల మందికి పరోక్షంగా ఉపాధి దొరుకుతుందని అన్నారు. తాను ఎమ్మెల్యే గా ఎన్నికైన నెల లోపల గ్రామానికి బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేయిస్తానని, భువనగిరి కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను స్వంత నిధులతో నాణ్యత ప్రమాణాలతో ఏర్పాటు చేయిస్తానని, ట్రిబుల్ ఆర్ లో సన్న చిన్నకారు రైతులకు అన్యాయం జరిగిందని వారికి న్యాయం జరిగేలా చూస్తానని, బీ ఎన్ తిమ్మాపూర్ గ్రామస్థులకు అండగా ఉండి వారికి న్యాయం జరిగేలా చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. అనంతరం గ్రామంలో బిజెపి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మాటురి అనిల్, కడారి వెంకటేష్, ఉడుత చంటి బాబు, దూసరి మహేష్, దుర్గపతి శ్రీను, శ్రీకాంత్, మచ్చ విష్ణు,మచ్చ శివకుమార్,పులి స్వామి, ఉడుత గణేష్,పులి ప్రదీప్, పులి సాయి బాబు, దుసరి గణేష్, ఇండ్ల మహేష్, రాసాల శివలింగయ్య, రాసాల వీరకుమార్, మాటురి సాయి, ఉడుత భార్గవ్, అరుముళ్ళ ఆంజనేయులు, నరాల మల్లేష్, కావడి నూతన్, రాసాలా శ్రీకాంత్, మచ్చ రమేష్, రాసాల రామ్, రాసాల నవీన్, తుమ్మల భాను, రాసాల శ్రీకాంత్, మచ్చ వెంకటయ్య, మాటూరి అరుణ్ కుమార్, ఉడుత బాలస్వామి, ఉడుత కిరణ్, దుసరి కిరణ్, దూసరీ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడ బస్టాండ్‌లో ఘోరం

**విజయవాడ :** విజయవాడ నెహ్రూ బస్టాండులో సోమవారం ఉదయం బస్సు ప్రమాద ఘటనపై భిన్న వాదనలు వినిపిస్తున్నాయి. ప్రమాద స్థలాన్ని సందర్శించిన ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు ఈ ప్రమాదాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నట్లు చెప్పారు. బస్సులన్నీ కండీషన్ లోనే ఉన్నాయని స్పష్టం చేశారు. సాంకేతిక తప్పిదమా.?, మానవ తప్పిదమా.? అనేది విచారణలో తేలుతుందని పేర్కొన్నారు. ఘటనపై 24 గంటల్లో పూర్తి స్థాయి విచారణ చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.అయితే, ప్రమాదానికి గురైన బస్సు డ్రైవర్ వివరణ మరోలా ఉంది. బస్సు ఎక్సలేటర్ పట్టేసిందని, అందువల్ల కదలకపోవడంతో, రివర్స్ గేర్ వేశానని చెబుతున్నారు. 'బస్సు ఎక్సలేటర్ పట్టేసింది. దాంతో నేను రివర్స్ గేర్ వేశాను. బస్సు ముందుకు పోనిద్దామని మూవ్ చేశాను. అది పట్టుకునిపోవడం వల్ల నాకు ఏం అర్థం కాలేదు. బస్సుకు ఆ సమస్య ఎప్పటి నుంచో ఉందంట. నేను ఆదివారం నుంచే ఆ బస్సు డ్రైవ్ చేస్తున్నాను.' అంటూ డ్రైవర్ తెలిపారు. ఈ క్రమంలో పూర్తి విచారణతోనే ప్రమాదానికి కారణాలు తెలిసే అవకాశం ఉందిప్రమాద ఘటనపై సీఎం జగన్ తీవ్రగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల పరిహారం అందిస్తామని ప్రకటించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ ఘటనపై పూర్తి స్థాయిలో విచారణ జరపాలని స్పష్టం చేశారు.విజయవాడలో సోమవారం ఉదయం ఘోర ప్రమాదం జరిగింది. నగరంలోని పండిట్ నెహ్రూ బస్టాండులో ఆర్టీసీ బస్సు బీభత్సం సృష్టించింది. 12వ నెంబర్ ప్లాట్ ఫాంపై ప్రయాణికులు వేచి ఉండగా వారిపైకి ఒక్కసారిగా దూసుకెళ్లింది.

## ధర్మం కోసం బీజేపీనే పోరాడుతుంది

**కరీంనగర్ :** ధర్మం కోసం పోరాడే పార్టీ బీజేపీ అని ఎంపీ, కరీంనగర్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి బండి సంజయ్ వ్యాఖ్యానించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి అప్పగించాక పార్టీని పరుగులెత్తించానని చెప్పారు. తన నామినేషన్ సందర్భంగా కరీంనగర్ లో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో మాట్లాడారు. ఎమ్మెల్యే రాజాసింగ్ కూడా ఇందులో పాల్గొన్నారు. తాను అధ్యక్షుడిగా ఉన్న సమయంలో దుబ్బాక, జీహెచ్ఎంసీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించినట్లు చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 150 రోజుల పాటు ప్రజా సంగ్రామ యాత్ర చేసి కాషాయ జెండాను తెలంగాణవ్యాప్తంగా రెపరెపలాడించానన్నారు. బీజేపీ కార్యకర్తలు ఒక్కొక్కరు 10 ఓట్లు వేయించాలని బండి సంజయ్ పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ప్రశ్నపత్రాల లీకేజీకి వ్యతిరేకంగా పోరాడితే తనపై మతతత్వ వాది అని ముద్ర వేసే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. రాజాసింగ్, నేను ధర్మం కోసమే పోరాడుతామని, ఎన్నికలు ఉన్నా, లేకున్నా తాము కాషాయ జెండాను వదిలి పెట్టమని స్పష్టం చేశారు.

## మంథనిలో జరిగే కెసిఆర్ ఆశీర్వాద సభకు తరలిరండి..!

**- బిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు కిషన్ రెడ్డి...**

**కమాన్ పూర్** మంథని నియోజకవర్గ కేంద్రంలో మంగళవారం నిర్వహించే ప్రజా ఆశీర్వాద బహిరంగ సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి కే. సీ. ఆర్ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని, ఈ బహిరంగ సభను విజయవంతం చేయాలని కమాన్ పూర్ మండల బీ. ఆర్. ఎస్ పార్టీ నాయకులు కోరారు. కమాన్ పూర్ మండల కేంద్రంలోని బీ. ఆర్. ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. కమాన్ పూర్ మండలంలోని కమాన్ పూర్, జూలపల్లి, గుండారం, పేరపల్లి, రొంపికుంట, నాగారం, పెంచికల్ పేట్, సిద్దిపల్లె, గొల్లపల్లి గ్రామాల్లోని ప్రజాప్రతినిధులు, బీ. ఆర్. ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కార్మికులు, కర్శకులు, అభిమానులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. కాంగ్రెస్ నాయకులు దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారని ఏద్దేవా చేశారు. కమాన్ పూర్ మండలంలోని పలు గ్రామాల్లో ఆ కాంగ్రెస్ పార్టీకి చెందిన వారికే మళ్ళీ కండువాలు కప్పి చేర్చుకోవడం విడ్డురంగా ఉందాన్నారు. బీ. ఆర్. ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పని చేసిందన్నారు. మంథని నియోజకవర్గం ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజల కష్ట సుఖాల్లో తోడుంటా.. పుట్ట లింగమ్మ చారిటేబుల్ ట్రస్ట్ పేరుతో మంథని నియోజకవర్గ బీ. ఆర్. ఎస్ అభ్యర్థి, జడ్పి చైర్మన్ పుట్ట మధు ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజల మనస్సులో నిలిచాడన్నారు.

మంథనిలో మరోమారు బీ. ఆర్. ఎస్ అభ్యర్థి పుట్ట మధు గెలవడం తాధ్యమని, మళ్ళీ రాష్ట్రంలో కే. సీ. ఆర్ సారథ్యంలో అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ విలేకర్ల సమావేశంలో బీ. ఆర్. ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పిన్ రెడ్డి కిషన్ రెడ్డి, ఎంపిపి రాచకొండ లక్ష్మి, రైతు బందు సమితి మండల అధ్యక్షులు గడప కృష్ణమూర్తి, మండల ఎంపిటిసిల ఫోరమ్ అధ్యక్షులు బోనాల వెంకటస్వామి, సర్పంచుల ఫోరమ్ మండల అధ్యక్షులు బొల్లపెల్లి శంకర్ గౌడ్, మహిళ విభాగం మండల అధ్యక్షురాలు పొన్నం రాజేశ్వరి, వైస్ ఎంపిపి ఉప్పరి శ్రీనివాస్ యాదవ్, జిల్లా నాయకులు ఇనంగంటి రామారావు, సర్పంచ్ లు నీలం సరిత, తాటికొండ శంకర్, కొండ వెంకటేష్, మాజీ జడ్పిటిసి మేకల సంపత్ యాదవ్, ఏ. ఎం. సి వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మీమల్లు, మాజీ పి. ఏ. సి. ఎస్ చైర్మన్ బాద్రపు మల్లేష్, ఉప సర్పంచ్ లు బొజ్జ రాజసాగర్, పోలుదాసరి సాయికుమార్, నాయకులు నీల రాజయ్య, పోలుదాసరి వినోద్, అబ్బిడి సంతోష్ రెడ్డి, నీలం శ్రీనివాస్, అనవేన లక్ష్మిరాజం, మేరుగు వెంకటేశ్వర్లు, సూద్దాల మూర్తి, బంగారు గట్టయ్య, తోట వీరయ్య, బొల్లపెల్లి లక్ష్మయ్య గౌడ్, కొండ రమేష్, రేగుల మొగిలి, దాసరి రాంచంద్రం, భూంపెల్లి మల్లేష్, భీమయ్య, గోడిసేల స్వామిలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా రిజర్వేషన్ బిల్లులో ఓబీసీ మహిళలకు అన్యాయం జరిగింది



**తిరుపతి** మహిళా రిజర్వేషన్ బిల్లులో ఓబీసీ మహిళలకు అన్యాయం జరిగింది అంటూ బి.సి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కల్లూరు నాగరాజా ఆరోపించారు. తిరుపతి కలెక్టరేట్లో సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొని అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కల్లూరి నాగరాజా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టిన మహిళా రిజర్వేషన్ బిల్లులో 50 శాతానికి పైగా ఉన్న ఓబీసీ మహిళలకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆగ్రహించారు. సామాజిక న్యాయ సూత్రాన్ని పాటించి రిజర్వేషన్ల ఫలితాలు అన్ని కులాలకు అందే విధంగా వర్గీకరించాలని సూచించారు. అలాగే తిరుపతి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు యశోద మాట్లాడుతూ తూతూ మంత్రంగా మహిళా రిజర్వేషన్లు బిల్లులు ప్రవేశపెట్టారని అందులో ఓబీసీ మహిళలకు తగు న్యాయం జరగలేదని మండిపడ్డారు. తక్షణమే ఓబీసీ మహిళలకు తగు న్యాయం జరిగే విధంగా రిజర్వేషన్ బిల్లులో మార్పులు తేవాలని లేకుంటే రాబోయే రోజులలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## టిడిపి మాజీ ఎమ్మెల్యే పై విమర్శలు తగదు

**నందవరం** మండల కేంద్రంలో తెదేపా మండల నాయకులు దేశాయ్ నెట్వర్క్ అధినేత స్వగృహం లో పత్రిక సమావేశం నిర్వహించారు.ఆదివారం రోజు పత్రికా విలేకరుల సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు మాధవరావు దేశాయ్ మాట్లాడుతూ నాకు పార్టీలో సరైన గౌరవం లేదని ముఖ్య సమావేశాలకు నన్ను ఆహ్వానించకుండా మాజీ ఎమ్మెల్యే ను నిందించడం దారుణమన్నారు.ఎమ్మిగనూరు టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి బివి జయ నాగేశ్వర్ రెడ్డి పై తీవ్ర ఆరోపణలు చేశారు దానికి ఘాటుగా స్పందించిన నందవరం మండల నాయకులు మీడియా సమావేశం నిర్వహించి మాధవరావు దేశాయ్ బి.వి జయ నాగేశ్వర్ రెడ్డి పై అసత్య ఆరోపణలు చేశారని పేర్కొన్నారు ఈ విషయంపై నందవరం మండల తెదేపా నాయకులు గురురాజు దేశాయ్, నాగరాజుగౌడ్, క్లస్టర్ ఇంచార్జ్ కాసిం వల్లి స్పందిస్తూ మాధవరాయ దేశాయ్ మాటలు మేము ఖండిస్తున్నామని మాజీ మంత్రి మోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి, పార్టీలో అందరిని సమానంగా గౌరవించే వ్యక్తి అన్నారు.నాగరాజ్ గౌడ్ మాట్లాడుతూ గతంలో మాజీ మంత్రి బి మోహన్ రెడ్డి,కి నేనే పరిచయం చేశానని,మాధవరావు దేశాయ్ అనే వ్యక్తికి పార్టీలో జిల్లా తెదేపా ఉపాధ్యక్షులు పదవి, మరియు మార్కెట్ యార్డ్ చైర్మన్,నియోజవర్గం క్లస్టర్ ఇంచార్జి ఇచ్చిన ఘనత బివి కే దక్కిందన్నారు.పార్టీకి సంబంధం లేకుండా నా వ్యక్తిగత విభేదాలతో స్టే తెచ్చామన్నారు. మేమెప్పుడూ పదవుల కోసం ఆశపడలేదని పార్టీ ప్రతిష్ట కోసమే పని చేశామని చెప్పుకొచ్చారు. ముఖ్యంగా పార్టీలో చాలామంది అసంతృప్తి ఉన్నారని అనడం విడ్డూరం. మాజీ ఎమ్మెల్యే ఆయనను ఎందుకు దూరం పెట్టారో మాకు కంటే ఆయనకే మాకంటే బాగా తెలుసని తెదేప మండల నాయకులు గురురాజ్ దేశాయ్ మాట్లాడుతూ మా తాత ముత్తాతల నుంచి దేశాయి కుటుంబం గౌడు కుటుంబం,బి వి కుటుంబానికి విధేయులుగా ఉన్నామని.పార్టీ కోసం బాగా కష్టపడిన కుటుంబాలు మావి అని దేశాయ్ కుటుంబానికి ఏ పదవి ఇచ్చినా సంతోషపడ్డాం ఉన్నతమైన వ్యక్తిత్వం గల వ్యక్తిని విమర్శించడం తగదు.పార్టీలో శ్రద్ధ కలిగి ఉండి నందవరం మండలంలో పార్టీ పటిష్టతకు పాటుపడాలి టిడిపి నాయకుడు కొంకతి లక్ష్మినారాయణ టికెట్టు ఇప్పిస్తామని డబ్బులు మీరు తీసుకోలేదా ? ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి ఓటు వేస్తామంటే ఆయనను కూడా ఓటు అడిగేందుకు వెళ్లే వ్యక్తి మాజీ ఎమ్మెల్యే బీవీ అని ప్రాణము ఉన్నంతవరకు పార్టీలో ఉంటాడనడం కాదు పార్టీ కోసం పనిచేయాలి,అనవసరంగా నిందలు వేసి అప్రతిష్టపాలు చేయడం సమంజసం కాదని అలాంటి వ్యక్తులను అధిష్టానం సహించదు అలాగే పత్రిక సమావేశం ఏర్పాటు చేయడం బాధాకరం పార్టీ అంతర్గత వ్యవహారాలలో ఏదైనా ఉంటే అధిష్టానంతో కలిసి మాట్లాడుకోవాలి అందరూ కలిసికట్టుగా కష్టపడి పనిచేసే బివి ని ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలన్నారు.

## బీజేపీ బీసీ సీఎం నినాదం

లేదు. రాహుల్ వ్యాఖ్యలపై బీజేపీ నేతలంతా విరుచుకుపడినా సైలెంట్ గా ఉన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ఉన్న పరిస్థితుల్లో ఆ పార్టీ గెలిస్తే రెడ్డి సామాజికవర్గ నేతలే సీఎం పదవి కోసం పోటీ పడతారు. ఈటల, బండి సంజయ్ తరహాలో కాంగ్రెస్ లో బలమైన బీసీ నేత లేరు. అదే సమయంలో రెడ్డి వర్గం కాదనుకుంటే దళిత వర్గాల నుంచి భట్టి విక్రమార్క రేసులో ఉంటారు. అందుకే కాంగ్రెస్ పార్టీ పెద్దగా బీసీ సీఎం అంశంపై కల్పించుకోవడం లేదు. ఈ అంశంపై బీజేపీ చేసే ప్రచారానికి ఎంత ఎక్కువ రియాక్ట్ అయితే అంత మైనస్ జరుగుతుందని భావిస్తున్నారు.

### రెండు పార్టీల నిస్సహాయత బీజేపీకి ప్లస్ పాయింట్

బీసీ సీఎం నినాదం విషయంలో రెండు పార్టీలు కౌంటర్ ఇవ్వలేకపోవడంతో బీజేపీ దూకుడు పెంచుతోంది. ప్రధానితో ఆత్మగౌరవ సభను నిర్వహించి చేస్తున్నారు. రెండు పార్టీలు బీసీలకు వ్యతిరేకమని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారు. బీసీ సీఎం నినాదంతో వెళ్తే తమకు తిరుగు ఉండదన్న నమ్మకంతో ఉన్నారు. ఈ విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్, ఆత్మరక్షణ ధోరణి బీజేపీకి ఓ అవకాశం కల్పిస్తోందని అనుకోవచ్చు.

## కేజ్రీవాల్ అరెస్ట్ అవుతారా.?

కలిసి ఏర్పాటు చేసిన 'ఇండియా కూటమి' నాయకులను బీజేపీ లక్ష్యంగా చేసుకుందని ఆప్ నేతలు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ క్రమంలోనే ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో అరవింద్ కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేసేందుకు కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు.

## దొంగలు సీఎంలు కాలేరు

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్సార్ తెలంగాణ పార్టీ పోటీకి దూరంగా ఉంటున్న సంగతి తెలిసిందే. అయితే ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలుపనున్నట్లు ఆ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ప్రకటించారు. కాగా తాను తీసుకున్న నిర్ణయంపై షర్మిల వివరణ ఇచ్చారు. ఈ క్రమంలోనే టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. తాము తెలంగాణ ప్రజల కోసమే అసెంబ్లీ ఎన్నికల్లో పాల్గొనకుండా దూరమయ్యామని షర్మిల వివరించారు. ఎవరో వచ్చి తమకు కిరీటాలు పెట్టాలని కోరుకోవటం లేదన్నారు. రేవంత్‌రెడ్డిపై కేసు కొట్టేసేందుకు సర్వోన్నత న్యాయస్థానం నిరాకరించిన విషయాన్ని గుర్తుంచుకోవాలని సూచించారు. అన్ని పార్టీల్లోనూ దొంగలుంటారని కానీ ఆ దొంగలు ముఖ్యమంత్రులు కాకూడదని షర్మిల పేర్కొన్నారు. కాంగ్రెస్‌లో సీఎం అభ్యర్థి ఎవరన్న అంశంపై చర్చ జరుగుతున్న నేపథ్యంలో షర్మిల వ్యాఖ్యలు సర్వత్రా ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. మరోవైపు.. కొడంగల్ బిడ్డే తెలంగాణ రాష్ట్రానికి నాయకత్వం వహించబోతున్నారంటూ రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. తనకు తానుగా సీఎం అభ్యర్థిసంటూ ప్రకటించుకోవటమేంటి అని సీనియర్లు పెదవి విరుస్తున్నారు.

### సజ్జల రామకృష్ణారెడ్డికి షర్మిల కౌంటర్

మరోవైపు షర్మిల తీసుకున్న నిర్ణయంపై రకరకాల అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఏపీ నేతలు కూడా షర్మిల నిర్ణయంపై అభిప్రాయం వ్యక్తం చేస్తుండగా ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి కీలక వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఆయన వ్యాఖ్యలపై షర్మిల తనదైన శైలిలో కౌంటర్ ఇచ్చే ప్రయత్నం చేశారు. వైఎస్సార్ తెలంగాణ పార్టీతో తనకు ఎలాంటి సంబంధం లేదని గతంలోనే సజ్జల రామకృష్ణారెడ్డి చెప్పారని మరి ఇప్పుడు ఏం సంబంధం ఉందని తన నిర్ణయంపై కామెంట్ చేస్తున్నారంటూ షర్మిల కౌంటర్ ఇచ్చారు. తాము మాత్రం ఇప్పటికీ సంబంధం లేదనే అనుకుంటున్నట్టు చెప్పుకొచ్చారు. దీనిపై సజ్జలనే సమాధానం చెప్పాలన్నారు. ఏపీలో రోడ్లు, విద్యుత్‌పై తెలంగాణ సీఎం కేసీఆర్ బహిరంగంగానే విమర్శించారని షర్మిల గుర్తు చేశారు. మరి కేసీఆర్ చేసిన కామెంట్లపై సజ్జల ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. "మీ కథ మీరు చూసుకోండి" అంటూ సజ్జలకు షర్మిల కౌంటర్ ఇచ్చారు.

## 9 నుంచి "వై ఏపీ నీడ్స్ జగన్"

పేషెంట్లకు చేయూత నివ్వడం చాలా ముఖ్యం. జగనన్న ఆరోగ్య సురక్ష కింద నిర్వహించిన శిబిరాలు సాధారణ వైద్య శిబిరాలు కావు. శిబిరాలు నిర్వహణ పూర్తయ్యాక అసలు పని మొదలవుతుంది. శిబిరాల్లో గుర్తించిన పేషెంట్లకు పూర్తిస్థాయిలో చేయూత నివ్వడం అన్నది అత్యంత ముఖ్యమైనది. కుటుంబంలో ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న వారికి నయం అయ్యేంతవరకూ మనం చేదోడుగా నిలుస్తాం. మొదటగా ప్రతి ఇంటికీ వెళ్లి.. జల్లెడపడుతూ, అందరికీ పరీక్షలు నిర్వహించాం. ఆ పేషెంట్లను శిబిరానికి తీసుకురావడం, పరీక్షలు నిర్వహించడం, అక్కడ మందులు ఇవ్వడం జరుగుతోంది. అర్బన్ ఏరియాల్లో 91 శాతం, రూరల్ ఏరియాల్లో 94శాతం స్క్రీనింగ్ పూర్తయ్యింది. 1.44 కోట్ల కుటుంబాల్లోని వారికి ఇప్పటికే స్క్రీనింగ్ పూర్తిచేశారు. 6.4 కోట్ల ర్యాపిడ్ పరీక్షలు నిర్వహించారు.

### జనవరి 1 నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులు

జనవరి 1 నుంచి క్రమం తప్పకుండా జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులు నిర్వహిస్తారు. ప్రతి నెలా మండలంలో నాలుగు క్యాంపులు నిర్వహించేలా కార్యాచరణ ప్రణాళిక. ఆరోగ్య శ్రీ కింద నమోదుకాని రోగాలు ఏమైనా కనిపించినా ప్రత్యేక కేసుల కింద పరిగణించి వారికి ఉచితంగా ఆరోగ్య శ్రీ కింద చికిత్సలు అందిస్తాం. ఈ పేషెంట్లను గుర్తించి, వారికి చికిత్సలు అందించే బాధ్యతను మనమే తీసుకోవాలి. పేషెంట్లు నిర్ణీత కాలానికి ఆస్పత్రులకు వెళ్లేలా చూడాల్సిన బాధ్యత విలేజ్ క్లినిక్స్‌కు, ఫ్యామిలీ డాక్టర్‌కు ఉంది. జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపుల కింద గుర్తించిన పేషెంట్లకు నాణ్యమైన సేవలు అందించడం అన్నది అత్యంత ముఖ్యమైన విషయం. 8.7 లక్షల మందికి కంటి పరీక్షలు చేయించుకున్నారు. 5.22 లక్షల మందికి కంటి అద్దాలు ఇవ్వాలని డాక్టర్లు చెప్పారు. వీరికి వెంటనే కంటి అద్దాలు అందించేలా చర్యలు తీసుకోవాలి. అలాగే 73 వేలమందికిపైగా కంటి సర్జరీలు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. వీరికి కూడా వెంటనే సర్జరీలు చేయించేలా చూడాలి. డిసెంబర్ నెలాఖరు నాటికి ఈ కార్యక్రమాలన్నీకూడా పూర్తికావాలి. ఒక మూడోది ఇప్పటికే తీవ్ర రోగాలతో బాధపడుతున్న వారికి తగిన రీతిలో చేయూత నందించాలి. ఈ మందులు ఖరీదైనవి కాబట్టి, వాళ్లు మందులు కొనుక్కోలేని పరిస్థితిలో ఉన్నారు. అలాంటి వారికి కూడా మందులు అందించాలి. మందులు ఎంత ఖరీదైనా సరే, పేషెంట్లకు అందించాల్సిన బాధ్యత మనపై ఉంది. ఈ మేరకు అధికారులందరికీ కూడా స్పష్టమైన ఆదేశాలు ఇచ్చాను. గ్రామ వార్డు సచివాలయం, విలేజ్ క్లినిక్ ఆధారంగా మ్యాపింగ్ చేసి ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌తో అనుసంధానం చేయాలి.

### మరికొన్ని అంశాలు

రాబోయే రోజుల్లో ఆరోగ్య సేవలు మరింత విస్తరించనున్నాయి. 17 మెడికల్ కాలేజీల నిర్మాణం చురుగ్గా సాగుతోంది. ప్రతి జిల్లాలోకూడా అత్యాధునిక సేవలు అందించే బోధనాసుపత్రి అందుబాటులో ఉంటుంది. ఉన్న మెడికల్ కాలేజీలను కూడా పునరుద్ధరిస్తున్నాం. రిక్రూట్‌మెంట్ పాలసీమీద కలెక్టర్లు పూర్తిగా అవగాహన పెంచుకోవాలి. ఎక్కడైనా స్పెషలిస్టులు, డాక్టర్లు, ఇతర సిబ్బంది కొరత లేకుండా సంబంధిత జిల్లాల కలెక్టర్లు చూసుకోవాలి. ఇప్పటికే 53 వేలమందిని ఆరోగ్య రంగంలో ఖాళీలను మనం భర్తీచేశాం. ఎక్కడ ఖాళీలు ఉన్నా, వెంటనే భర్తీచేసేలా కలెక్టర్లు బాధ్యత తీసుకోవాలి. ఆరోగ్య రంగాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకున్నాం కాబట్టే, మెడికల్ రిక్రూట్ బోర్డును సృష్టించడం జరిగింది. ప్రివెంటివ్ కేర్‌లో జగనన్న సురక్ష, విలేజ్ క్లినిక్, ఫ్యామిలీడాక్టర్ కాన్సెప్ట్‌లు అత్యంత కీలకం అవుతున్నాయి.

### పౌష్టికాహారం లోపం, రక్తహీనత సమస్యలను పూర్తిగా నివారించాలి.

ఈ సమస్యలతో బాధపడుతున్నవారికి సంపూర్ణ పోషణ కింద పౌష్టికాహారం అందుతుందా, వారికి మందులు అందుతున్నాయా అన్న విషయాన్ని విలేజ్ క్లినిక్ ద్వారా పరిశీలన చేయించాలి. లక్ష్యాలను సాధించడానికి దేశంలో ఏ రాష్ట్రంలోని కలెక్టర్లకు లేని యంత్రాంగం, మన రాష్ట్రంలో కలెక్టర్లకు ఉంది. విలేజ్ క్లినిక్స్, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్, గ్రామ-వార్డు సచివాలయాల వ్యవస్థ ఉంది. దేశంలో మరే రాష్ట్రంలోనూ ఇలాంటి వ్యవస్థలు లేవు. సుస్థిర ప్రగతి లక్ష్యాల సాధనలో అన్ని రాష్ట్రాలకన్నా ముందు ఉంచేందుకు ఇవి ఉపయోగపడతాయి. కలెక్టర్లకు మంచి అభిరుచి ఉంటే కచ్చితంగా లక్ష్యాలు సాధిస్తాం.

### జనవరి 1 నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులు

జనవరి 1 నుంచి క్రమంత తప్పకుండా జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులు పెడతాం. ప్రతి వారం కూడా మండలంలో జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపు నిర్వహించాలి. నెలలో నాలుగు క్యాంపులు నిర్వహించాలి. ఐదు నెలల్లో మళ్లీ అదే గ్రామంలో క్యాంపు నిర్వహణ సమయం వస్తుంది. దీనివల్ల సంతృప్త స్థాయిలో సేవలు అందుతాయి. ఆరోగ్య పరంగా ఎవరికి ఏ అవసరం వచ్చినా వారి అవసరాలు తీర్చడం మన బాధ్యత.

### నవంబర్ 9 నుంచి వై ఏపీ నీడ్స్ జగన్ పేరిట కార్యక్రమం

ఈ ప్రభుత్వం ద్వారా జరుగుతున్న మంచి గురించి అందరికీ తెలియజేయాల్సిన అవసరం ఉంది. గ్రామాల వారీగా ఎంత డీబీటీ ఇచ్చాం, ఎంతమంది ఎలా లబ్ధి జరిగింది అన్నదానిపై ప్రతి ఒక్కరికీ వివరాలు అందించాలి. గ్రామాల వారీగా ఏయే పథకాల ద్వారా లబ్ధిపొందారో చెప్పాలి. గ్రామాలవారీగా ఎంత మంచి జరిగిందో చెప్పాలి. ఏ పథకం ఎలా పొందాలో వారికి తెలియాలి. ఒకవేళ ఎవరికైనా ఏమైనా అందకపోతే వారికి అందించేలా చర్యలు తీసుకోవాలి. స్కూల్లో నాడు %--% నేడు ద్వారా వచ్చిన మార్పులు చెప్పాలి. ఆర్బీకేల్లాంటి వ్యవస్థతోపాటు, వ్యవసాయరంగంలో వచ్చిన మార్పులు గురించి చెప్పాలి. పారదర్శకత ఏరకంగా పాటిస్తున్నామో చెప్పాలి అని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు.

# డీల్ కుదిరింది

అవకాశమిస్తామని హామీ ఇవ్వటంతో కామ్రేడ్లు కూడా ఈ డీల్‌కు ఒప్పుకున్నారు. దీంతో పొత్తు ఖరారైంది. హైదరాబాద్‌లోని సీపీఐ రాష్ట్ర కార్యాలయానికి వెళ్లిన టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అసెంబ్లీ ఎన్నికల్లో కలిసి పోటీ చేసే అంశంపై సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సీనియర్ నేత చాడ వెంకట్ రెడ్డితో చర్చించారు. అయితే ఇప్పటికే ఇరు పార్టీల మధ్య పొత్తు విషయంపై అవగాహన ఉండటంతో ఫైనల్‌గా సీట్ల పంపకంపై చర్చించారు. ముందు నుంచి అంటున్నట్టుగానే సీపీఐకి కొత్తగూడెం సీటు ఇస్తామని మరోసారి స్పష్టం చేశారు రేవంత్. దాంతో పాటు సీపీఎం ఎలాగూ పొత్తులో నుంచి బయటకు వెళ్లిపోయింది కాబట్టి వాళ్లకు ఇవ్వాలనుకున్న ఎమ్మెల్సీతో కలిపి రెండూ సీపీఐకే ఇస్తామని చెప్పటంతో కామ్రేడ్లు కన్విన్స్ అయ్యారు. దీంతో పొత్తు అంశం ఓ కొలిక్కి వచ్చింది.ఈ ఒప్పందమైన తర్వాత మీడియాతో మాట్లాడిన రేవంత్ రెడ్డి చట్టసభల్లో వామపక్షాలు ప్రాతినిధ్యం వహించాల్సిన అవసరం ఉందని తెలిపారు. కాంగ్రెస్, సీపీఐ నేతలు సమన్వయంతో ముందుకెళ్లాలని రేవంత్ రెడ్డి సూచించారు. మరోవైపు ఎన్నికల ప్రచారంపై సమన్వయ కమిటీని కూడా వేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన నారాయణ నెల క్రితం జరిగిన నిశ్చితార్థానికి ఇపుడు పెళ్లి జరిగిందని కామెంట్ చేశారు. కాంగ్రెస్‌తో కలిసి బీఆర్ఎస్‌ను ఓడిస్తామని ధీమా వ్యక్తం చేశారు. సీట్లు ఎన్నిచ్చారనేదికాదని కేసీఆర్ నుంచి విముక్తి పొందాలన్నదే ముఖ్యమన్నారు నారాయణ. అయితే కాంగ్రెస్‌తో పొత్తుకు సీపీఎం కూడా ముందుకురాగా తీవ్ర ఆలస్యం చేయటం, రెస్పాన్స్ లేకపోవటం, సీట్ల విషయంలోనూ ఇరు పార్టీల మధ్య అభిప్రాయ భేదాలు రావటంతో చివరికి కటీఫ్ చెప్పారు. ఇప్పుడు ఒంటిరిగానే బరిలోకి దిగుతున్నట్టు ప్రకటించటమే కాకుండా అభ్యర్థుల జాబితాను కూడా ప్రకటించింది సీపీఎం.

చేరుకున్నారు. అక్కడ ప్రత్యేక పూజల అనంతరం భారీ వాహన శ్రేణితో సభా ప్రాంగాణానికి వెళ్లారు. అక్కడ ప్రసంగం అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఆర్వో కార్యాలయానికి వెళ్లారు. నిబంధనలను అనుసరించి నామినేషన్ దాఖలు చేశారు.

### మెజార్టీతో గెలిపించండి

ఎన్నికల్లో తనను మెజార్టీతో గెలిపించాలని రేవంత్ రెడ్డి కొడంగల్ ప్రజలకు పిలుపునిచ్చారు. కర్ణాటక పీసీసీ అధ్యక్షుడికి లక్షా 20 వేల మెజార్టీ వచ్చిందని, కొడంగల్ తనకు అంతకంటే ఎక్కువ మెజార్టీ ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ అధిష్టానం తనకు రాష్ట్ర అధ్యక్ష పదవి ఇచ్చింది ప్రజల కోసమేనని, తన కోసం కాదని అన్నారు. కొడంగల్ లో గతంలో బీఆర్ఎస్ ను గెలిపించినా అభివృద్ధి జరగలేదని విమర్శించారు. 'కొడంగల్ లో పోటీ చేయాలని కేసీఆర్, కేటీఆర్ కు సవాల్ విసిరినా స్వీకరించలేకపోయారు. ఐదేళ్లలో ఏమైనా అభివృద్ధి జరిగిందా.? కొడంగల్ ప్రజలను మోసం చేసిన బీఆర్ఎస్ మళ్లీ ఓట్లు ఎలా అడుగుతుంది.? కొడంగల్ యువతకు ఉద్యోగాలు అందించేందుకు జరుగుతున్న పోరాటమే ఈ ఎన్నికలు. ఇవి మన భవిష్యత్తును తీర్చిదిద్దుతాయి.' అని రేవంత్ పేర్కొన్నారు.

### కేసీఆర్ అభివృద్ధి విస్మరించారు

సీఎం కేసీఆర్ ను కొడంగల్ ప్రజలు కడుపులో పెట్టుకుని చూసుకుంటే ఆయన ఇక్కడి అభివృద్ధిని విస్మరించారని రేవంత్ మండిపడ్డారు. బీఆర్ఎస్ తరఫున గెలిచిన ఎమ్మెల్యే ఒక్కసారైనా కొడంగల్ అభివృద్ధి గురించి మాట్లాడారా.? అని ప్రశ్నించారు. తనకు పదవి లేకపోయినా ఇక్కడి ప్రజలు అండగా నిలబడ్డారని, ఇప్పుడు కూడా ఆ మద్దతు అలాగే కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. కొడంగల్ ఆత్మ గౌరవం కోసం శాసనసభలో తాను పోరాడినట్లు గుర్తు చేశారు. 'చీలిపోతే కూలిపోతాం కూలిపోతే జీవితాలు నాశనం అవుతాయి.' అని అన్నారు. ఈ ఎన్నికలు కొడంగల్ - కేసీఆర్ కు మధ్య జరుగుతున్నాయని, చరిత్రను తిరగరాస్తాయని పేర్కొన్నారు. సిమెంట్ ఫ్యాక్టరీ, జూనియర్ కాలేజీ ఇవ్వకుండా సీఎం కేసీఆర్ మోసం చేశారని విమర్శించారు.

### కృష్ణా జలాలు తీసుకొస్తాం

ఎన్నికల్లో తనను గెలిపిస్తే కొడంగల్ కు కృష్ణా జలాలు తీసుకొస్తామని రేవంత్ చెప్పారు. ఇక్కడ బీఎస్సీ నర్సింగ్ కళాశాల ఏర్పాటు చేస్తామని వివరించారు. కొడంగల్ లో ప్రతి బిడ్డా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడేనని, కాంగ్రెస్ పార్టీ గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. 'రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాబోతుంది. కొడంగల్ బిడ్డకు రాష్ట్ర నాయకత్వం లభించబోతోంది. అధికారంలోకి వచ్చాక నియోజకవర్గ ప్రజల కష్టాలు తీరుస్తాను.' అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# పాలమూరును రినాశనం చేసింది కాంగ్రెస్

రద్దు చేశారని విమర్శించారు.

### కళ్ల ముందే అభివృద్ధి

కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో అభివృద్ధి మీ కళ్ల ముందే ఉందని కేసీఆర్ తెలిపారు. కరివెన రిజర్వాయర్ పనులు పూర్తి కావొచ్చాయని, అది అందుబాటులోకి వస్తే దేవరకద్ర నియోజకవర్గంలో మొత్తం 1.50 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని చెప్పారు. నెట్టెంపాడు, బీమా, కల్వకుర్తి ప్రాజెక్టులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసుకుని నీళ్లు తెచ్చుకున్నామని వివరించారు. పాలమూరు - రంగారెడ్డి పథకానికి అడ్డంకులన్నీ తొలగిపోయాయని, త్వరలోనే నీళ్లన్నీ రాబోతున్నాయని స్పష్టం చేశారు. దేవరకద్ర నియోజకవర్గ అభ్యర్థి వెంకటేశ్వర రెడ్డి మంచి వ్యక్తని పట్టుబట్టి 30 చెక్ డ్యాంలు మంజూరు చేయించి లక్ష ఎకరాల్లో వరి పండించేలా చేశారని గుర్తు చేశారు. ఆయన్ను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం గద్వాల సభకు బయలుదేరారు.

### గద్వాలను గబ్బు పట్టించారు

గద్వాలను గబ్బు పట్టించిన వారెవరని సీఎం కేసీఆర్ ప్రశ్నించారు. ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొన్న ఆయన, గద్వాల ప్రాంతానికి ఘన చరిత్ర ఉందని, ప్రపంచంలోనే అష్టాదశ శక్తిపీఠాల్లో ఒకటైన జోగులాంబ అమ్మవారు కొలువైన ప్రాంతానికి ఆ పేరు పెట్టుకున్నామని వివరించారు. ఇక్కడ బోయ, వాల్మీకి సోదరులు ఎక్కువగా ఉంటారని, ఆంధ్రాలో వారు ఎస్టీలని, ఇక్కడ మాత్రం వారు బీసీలని చెప్పారు. తెలంగాణలో వాల్మీకి, బోయ తెగలను ఎస్టీల్లో కలిపేందుకు తాను ప్రయత్నించినట్లు గుర్తు చేశారు. దీనిపై తీర్మానం చేసి కేంద్రానికి పంపించినా ఫలితం లేదని పేర్కొన్నారు. 'మాజీ సీఎం నీలం సంజీవరెడ్డి వాల్మీకి, బోయలకు అన్యాయం చేశారు. ఆనాడు వారిని ముంచింది కాంగ్రెస్ ముఖ్యమంత్రే. ఆర్డీఎస్ కాలువను ఆగం పట్టించిన పార్టీ కాంగ్రెస్సే' అని కేసీఆర్ పేర్కొన్నారు.ప్రత్యేక తెలంగాణ వచ్చిన తర్వాత ఈ ప్రాంతాన్ని జిల్లా కేంద్రం చేసుకున్నామని, ఇవాళ నెట్టెంపాడు కింద లక్షా 60 వేల ఎకరాలను నీరు పారుతోందని కేసీఆర్ వివరించారు. ర్యాలంపాడు రిజర్వాయర్ పెద్దగా చేసి గద్వాలను పచ్చగా మార్చుకున్నామని, గట్టు మండలానికి నీళ్లు కావాలని ఎత్తిపోతల పథకం కూడా తెచ్చామని చెప్పారు. అన్ని రకాలుగా గద్వాల అభివృద్ధి జరిగిందని, ప్రజలకు మంచి చేయాలని అహర్నిశలు శ్రమిస్తోన్న బీఆర్ఎస్ అభ్యర్థి కృష్ణమోహన్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# అన్నీ పార్టీల్లో హంగ్ భయం

కలవర పెడుతోందట. ఒకవేళ హంగ్ ఏర్పడితే మిత్రపక్ష పార్టీలు కీలక పాత్ర పోషించే అవకాశం ఉంది. తెలంగాణలో అధికారం కోసం119 సీట్లకు గాను 60 సీట్లు సొంతం చేసుకోవాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ 45-50 సీట్లు సాధించిన ఏంఐఎం సపోర్ట్ తో అధికారంలోకి వచ్చే అవకాశం ఉందనేది కొందరి వాదన. ఎందుకంటే బీఆర్ఎస్ కు ఏంఐఎం మిత్రపక్షంగా వ్యవహరిస్తోంది.

గ్రేటర్ హైదరబాద్ పరిధిలో దాదాపు 11-17 స్థానాల్లో మజ్లిస్ సత్తా చాటే అవకాశాలు ఉండగా దీంతో మజ్లిస్ మద్దతు బీఆర్ఎస్ కు ప్రధాన బలం. ఇక కాంగ్రెస్ విషయానికొస్తే గతంతో పోల్చితే కాంగ్రెస్ కు సీట్ల సంఖ్య పెరిగే అవకాశాలు ఉన్నాయనేది కొందరి అభిప్రాయం. కాంగ్రెస్ కూడా మ్యాజిక్ ఫిగర్ సాధించకపోతే ఆ పార్టీకి ఎవరి మద్దతు ఉంటుందనేది ఆసక్తికరమైన ప్రశ్న. హస్తం పార్టీకి వామపక్షాల మద్దతు ఎంత వరకు ఉంటుందనేది సందేహమే. ఎందుకంటే వాటిమధ్య పొత్తు ఇప్పటికీ ఓ కొలిక్కి రావడం లేదు. పైగా ఒకటి రెండు స్థానాలను మినహాయిస్తే వామపక్షాలు ప్రభావం చూపే సీట్లు చాలా తక్కువ. ఈ నేపథ్యంలో హాంగ్ ఏర్పడిన కాంగ్రెస్ కు పెద్దగా ఉపయోగం లేదనేది కొందరి అభిప్రాయం.

ఇక బీజేపీ విషయాని వస్తే సర్వేలు ఇస్తున్న రిపోర్ట్ ప్రకారం 10-20 సీట్లు సొంతం చేసుకునే అవకాశం ఉందట. ప్రస్తుతం బీజేపీకి జనసేన మాత్రమే మిత్రపక్షంగా ఉంది. జనసేన పార్టీ తెలంగాణలో ప్రభావం చూపే అవకాశాలు చాలా తక్కువ. అందువల్ల హంగ్ ఏర్పడితే బీజేపీకి కలిసొచ్చేదేమి లేదు. మొత్తానికి మూడు ప్రధాన పార్టీలను కూడా హంగ్ భయం పట్టుకుంది. మరి తెలంగాణ ప్రజల తీర్పు ఎలా ఉండబోతుదో చూడాలి.

# పార్టీని పరుగులు పెట్టించా

చెప్పారు. పార్టీని పరుగులు పెట్టించానని జీహెచ్ఎంసీ, దుబ్బాక సహా అన్ని ఎన్నికల్లో బీజేపీకి విజయపరంపర కొనసాగించినట్లు తెలిపారు.'తెలంగాణలో 150 రోజులు పాదయాత్ర చేశాను. రైతుల కోసం కాళ్లు చేతులు విరిగినా లెక్క చేయలే. టీఎస్పీఎస్సీ పేపర్ లీక్ చేస్తే నిరుద్యోగుల కోసం పోరాడి జైలుకు పోయిన. 317 జీవో పేరుతో ఉద్యోగులను చెట్టుకొకరిని పుట్టకొకరిని చేస్తే వాళ్ల పక్షాన జైలుకు పోయిన. తెలంగాణలో ఏ వర్గానికి అన్యాయం చేసినా వాళ్ల పక్షాన పోరాడిన. నాపై 30కి పైగా కేసులు పెట్టినా లెక్క చేయలే. రజాకార్ల పాలన నుండి ప్రజలను రక్షించేందుకు నేను పోరాడుతుంటే నాపై మతతత్వ ముద్ర వేస్తున్నారు. ఎంపీగా గెలిపిస్తే ఏం చేశానని కొందరు నాపై దుష్ప్రచారం చేస్తున్నారు. మూడేళ్లలో 8 వేల కోట్లకుపైగా నిధులు తీసుకొచ్చిన. స్మార్ట్ సిటీ నిధులు కేంద్రానివే. రేషన్ బియ్యం సహా పల్లెల్లో, మున్సిపాలిటీలో జరిగే అభివృద్ధి నిధులన్నీ కేంద్రానివే.' అని సంజయ్ అన్నారు. ఈ ఎన్నికలు కరీంనగర్‌కు మాత్రమే పరిమితం కావని తెలంగాణ భవిష్యత్తును నిర్దేశించబోతున్నాయని సంజయ్ అన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సివిల్ సప్లయ్ మంత్రిగా ఉన్నా ఒక్కటంటే ఒక్క కొత్త రేషన్ కార్డు ఇవ్వలేదన్నారు. ఎంత మందికి ఇళ్లు ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఎటు చూసినా అవినీతి, అక్రమాలేనని చివరకు కేంద్రం నుంచి నిధులు తీసుకొస్తే కమీషన్ల దుండుకున్నారని ఆరోపించారు. కరీంనగర్ అందరికీ రక్షకుడిగా ఉంటానని ప్రతి ఇంటి నుంచి ఛత్రపతి శివాజీలా, ఝాన్సీ లక్ష్మీలా బయటకు రావాలన్నారు.

### ఘనంగా నర్సరీ మొక్కల గార్డెన్

# వరల్డ్ ప్రారంభం



**నెల్లూరు** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని పొట్టేపాలెం దగ్గర ఉన్న ఇండియన్ పెట్రోల్ పంప్ వద్ద గార్డెన్ వరల్డ్ ను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జెట్టి నవీన్ రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు రూరల్ పరిధిలోని గ్రామ దేవత ఇరుకలల పరమేశ్వరి దేవస్థానం-జొన్నవాడ కామాక్షమ్మ దేవస్థానాల మార్గమధ్యంలోని పొట్టేపాలెం వద్ద గార్డెన్ వరల్డ్ ను ప్రారంభించడం జరిగిందన్నారు. నెల్లూరు ప్రజలకు అన్ని విధాలా అందుబాటులో ఉండే విధంగా మంచి విశాలమైన స్థలంలో గార్డెన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నర్సరీ మొక్కల డబ్బాలు ఐదు రూపాయల నుంచి లక్ష రూపాయల వరకు అందుబాటులో ఉందని, అలాగే పది రూపాయలు మొక్క నుండి లక్ష రూపాయల పలు రకాల నర్సరీ మొక్క వరకు అందుబాటులో ఉన్నాయన్నారు. జిల్లా ప్రజలందరూ నర్సరీ మొక్కల గార్డెన్ సందర్శించి.. ఆదరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నారపు రెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి, ఇందూరు శ్రీనివాసులు రెడ్డి, మల్లు పాలరాజు,సుబ్బారెడ్డి, శ్రీనివాసరావు, రఘు ప్రసాద్, గౌతమ్ మల్హోత్రా, శివాజీ ఫౌండేషన్ చైర్మన్ మోపురు భాస్కర్ నాయుడు, సందాని బాషా, చందు తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలపై అవగాహన

**- అరకులోయ సబ్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్**



**అరకులోయ** మండలంలోని ఇరగాయి,సబక,చిల్లిబడి,తోటవలస,బొండగుడ,వలిది పనస,దవడ గుడ,కిక్కిరి గుడ,లోతేరు, గ్రామాల్లో అరకులోయ స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్ సందర్శించి గంజాయి వంటి మత్తు పదార్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.గ్రామ ప్రజల సమస్యల్ని అడిగి తెలుసుకుని రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు.అలాగే యువతకు వాలి బాల్ కిట్ అందించి క్రీడ నైపుణ్యం శారీరక మానసిక ఉల్లాసాన్ని దోహదం పడుతుందని చెప్పారు.యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి సన్మార్గంలో నడవాలని కోరారు.మత్తు పదార్థాలకు బానిసై తమ బంగారు భవిష్యత్తు ను నాశనం చేసుకోవద్దన్నారు.నిషేదిత డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలు వాడటం వల్ల శారీరక మానసిక ఆరోగ్యాన్ని అనేక విధాలుగా పాడు చేస్తుందన్నారు.యువకులు గంజాయి మత్తు పదార్థాలు వంటివి అక్రమ రవాణా చేయకూడదని అలా చేసిన, వారికి సహకరించిన శిక్ష తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో గ్రామస్తులు పాల్గొన్నారు.

## కారు దిగిన కాసులపల్లి బీఆర్ఎస్ నేతలు

**పెద్దపల్లి** పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని పెద్దపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే టీపీసీసీ ఉపాధ్యక్షులు విజయరమణా రావు నివాసంలో కాసులపల్లి బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. సాయిల్ల తిరుపతి, ఇరుమల్ల కుమార్ (బీసీ సంఘం), అధ్యక్షులు కడారి తిరుపతి, అడేపు రవి, పెద్ది బిరయ్య, గుగిల్ల తిరుపతి,కచ్చు వేణు, దండి శేఖర్,కూర గోపాల్ రెడ్డి, సోమవారం నాడు మాజీ ఎమ్మెల్యే బీరుదు రాజమల్లు రి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరికీ కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా స్వాగతం పలికి ఈ నెల 30 న జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డీవో మధులతకు వినతి పత్రం సమర్పించిన రైతు సంఘం నాయకులు

**ఆత్మకూరు** నెల్లూరు జిల్లా ఆత్మకూరు మండల పరిధిలోని నేషనల్ హైవే 67 లో వాసిలి,నరసాపురం,వెంకట్రావుపల్లి గ్రామాలకు చెందిన రైతులు భూములు కోల్పోయి నాలుగు సంవత్సరాలు అవుతున్న వారికి రావాల్సిన నష్టపరిహారాన్ని ఇంతవరకు చెల్లించలేదని ఆర్డిఓ మధులతకు వినతి పత్రం అందించారు.

ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ భూములు కోల్పోయిన రైతులకు మార్కెట్ వ్యల్యూప్రకారం ఏడింతలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు లక్ష్మీపతి రైతు సంఘం నాయకులు మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# కుంగిన మేడిగడ్డపై ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలి

**- వామన్ రావు తల్లిదండ్రుల కన్నీటికి సమాధానం చెప్పాలి...**

**- కోట్లాది రూపాయలు గంగపాలు అయ్యాయి ముఖ్యమంత్రి**



**కమాన్ పూర్** కోట్లాది రూపాయలు గంగపాలు చేసిన కాళేశ్వరం ప్రాజెక్టుపై సమాధానం చెప్పిన తర్వాతనే మంథని గడ్డపై బహిరంగ సభ పెట్టాలని కమాన్ పూర్ మండల శాఖ కాంగ్రెస్ అధ్యక్షుడు వైనాల రాజు జిల్లా ప్రధానకార్యదర్శి ఆడేపు రమేష్ మండల అధికార ప్రతినిధి చొప్పరి శేఖర్ ప్రశ్నించారు. సోమవారం కమాన్ పూర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ..కాళేశ్వరం ప్రాజెక్టుతో మంథని రైతాంగానికి ఒరిగిందేమీ లేదని దీంతో బ్యాక్ వాటర్ తో పొలాలు జలమయమై పంటలు మునిగిపోతున్నాయని ఆరోపించారు. మీ మానస పుత్రిక కాళేశ్వరం ప్రాజెక్టు మట్టిలోకొట్టుకుపోయిందని అన్నారు. కోట్లాది రూపాయలతో నిర్మించిన కాళేశ్వరం నేడు నవ్వులపాలైందని అన్నారు.

వామన్ రావు నాగమణి దంపతుల ఆత్మలు శోభిస్తున్నాయని పేర్కొన్నారు.మంథనిలో జరిగేబహిరంగ సభలో వామన్ రావు దంపతుల మృతి పై మౌనం పాటించాలని కేసీఆర్ ను కోరారు.ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ అద్యక్షుడు కుక్క రవి,మైనార్టీ సెల్ అద్యక్షుడు ఎండీ అఫ్సర్, వైస్ప్రెసిడెంట్ బాద్రపు శంకర్, గ్రామ శాఖ అధ్యక్షులు కోనేతము శ్రీనివాస్, బుస తిరుపతి,పిడుగు శనీకర్,కార్యదర్శి చట్ల రాయమల్లు, డైరెక్టర్ శ్రీ మూర్తి, బోగె రమేష్,బొజ్జ సతీష్,మట్ట శంకర్, చిప్పకుర్తికనుకయ్య,పెండ్యాల రాజు,యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఈరుగురల రాజు,కుషన్ రవి,బిల్లా వెంకటేష్,అబ్బేంగుల కొమురయ్య, బుస మాతంగి సదానందనీ, అనవేన వేణు, పిడుగుస్వామి, అనావేనమల్లేష్ ,పిడుగు రాజు,కోటగిరి ప్రసాద్,మామిడి రాజు, అరిసె ఎల్లయ్య గుండా నరసయ్య విజ్జగిరి సదయ్య తదితరులు ఉన్నారు

## చిత్తశుద్ధితో 6 గ్యారంటీలను

# వంద రోజుల్లో అమలు చేస్తాం

**మధిర** సీఎల్పీ నేత, మధిర కాంగ్రెస్ అభ్యర్థి భట్టి విక్రమార్క సోమవారం నాడు ఎర్రుపాలెం మండలం, రామన్నపాలెం లో ప్రచారం నిర్వహించారు. పెద్ద ఎత్తున తరలివచ్చిన కార్యకర్తలు వందలాది బైక్లతో ర్యాలీ నిర్వహించి భట్టి జిందాబాద్.. భట్టి సీఎం అంటూ నినాదాలను హోరెత్తించారు. దారి పొడవున బంతిపూల వర్షం కురిపించి ప్రజలు, పార్టీ శ్రేణులు తమ అభిమానాన్ని చాటుకున్నారు. గ్రామంలో జరిగిన ఎన్నికల సభలో ప్రజలను ఉద్దేశించి భట్టి విక్రమార్క ప్రసంగించారు.భట్టి విక్రమార్క మాట్లాడుతూ బిఆర్ఎస్ కు ఓటు వేయకుంటే సంక్షేమ పథకాలు బంద్ చేస్తామని భయపెట్టి ఓట్లు వేయించుకునే పరిస్థితి తెలంగాణలో లేదు. దొరల ప్రభుత్వానికి చరమగీతం పాడి కాంగ్రెస్ ప్రజల ప్రభుత్వం తీసుకొస్తున్నది. ప్రజల సంపదని దోపిడి చేసి అత్యంత అవినీతిపరులుగా బిఆర్ఎస్ పాలకులు మారారని అన్నారు. బిఆర్ఎస్ పాలకుల అవినీతి దోపిడి వల్లనే తెలంగాణ రాష్ట్రం సమగ్ర అభివృద్ధి జరగలేదు. రాష్ట్ర సంపద ప్రజలందరి పంచాలన్న రాహుల్ ఆకాంక్షలు నెరవేరుస్తాం. ప్రజల సంపద ప్రజలకు చెందాలంటే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు అధికారంలోకి తెచ్చుకోవాలి.

దళిత బంధు పథకం కంటే మెరుగ్గా కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ అభయ హస్తం పథకం తీసుకువచ్చి దళితుల అభ్యున్నతికి పాటుపడుతుంది. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీల అమలుకు నిధులు ఎక్కడివని కేసీఆర్ కేటీఆర్ హరీష్ రావులు మాట్లాడడం విడ్డూరంగా ఉందని అన్నారు.రాష్ట్ర రాబడి, బడ్జెట్లు ఆర్థిక లెక్కలు తెలిసిన వ్యక్తిగా చెబుతున్నాను. ఆరు గ్యారంటీలు అమలు చేయడానికి రాష్ట్రంలో పుష్కలంగా ఆర్థిక సంపద ఉంది. ఆరు గ్యారెంటీల అమలుకు పాలకుల ఆర్థిక దోపిడిని ఆరికడితే చాలు... వాటిని అమలు చేయడం పెద్ద కష్టం కాదు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అవినీతి దోపిడీకి తావులేదు. చిత్తశుద్ధితో 6 గ్యారంటీలను వంద రోజుల్లో అమలు చేస్తాం. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీల పథకాలనే బిఆర్ఎస్ కాపీ కొట్టి మేనిఫెస్టోగా ప్రకటించింది. కొట్లాడి కోరి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం ఇల్లు ఉద్యోగాలు ఇవ్వలేదు. రైతులకు పావలా వడ్డీ రుణాలు ఇవ్వలే, సబ్సిడీ ఎరువులు ఇవ్వలే, మద్దతు ధర ఇవ్వలే, మహిళలకు పావుల వడ్డీ రుణాలు ఇవ్వలే, పేదలకు రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ చేసే తొమ్మిది రకాల నిత్యవసర సరుకులకు మంగళం పాడింది. అమ్మహస్తం పథకం అటక ఎక్కించి రేషన్ దుకాణాలను బియ్యం దుకాణాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వం మార్చింది. మహిళలు పెళ్లీడు వచ్చేనాటికి కాంగ్రెస్ పార్టీ తీసుకొచ్చిన రెండు లక్షల పదహారువేల రూపాయల బంగారు తల్లి పథకాన్ని చంపేసి బిఆర్ఎస్ ప్రభుత్వం కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం తెచ్చి లక్ష రూపాయలు మాత్రమే ఇవ్వడం దౌర్భాగ్యమని అన్నారు.

# ఐపిసి పార్టీ అంబర్పేట్ నియోజకవర్గం అబ్యర్థిగా వాసుదేవరావు

**హైదరాబాద్ :** ;ఇండియన్ ప్రజా కాంగ్రెస్(ఐపిసి) తరపున అంబర్పేట్ నియోజకవర్గం నుండి తాను పోటీ చేయుచున్నట్లు ఆపార్టీ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి వాసుదేవరావు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మీడియాసమావేశం లో మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభి వృద్ధి, ప్రజల కోసం, ప్రజల వద్దకు ,ఇండియన్ ప్రజా కాంగ్రెస్, మాతృ ప్రేమతో పరిపాలన దిశగా పయనిస్తుందని తెలిపారు.

బడుగు, బలహీనవర్గాలసమస్యల పరిష్కారానికి ఐపిసి పార్టీ అహర్నిశలు కృషి చేస్తుందని తెలిపారు.సంపూర్ణ మద్యపాన నిషేధం ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఐపిసి పంచసూత్రాలైన మాతృ ప్రేమతో పరిపాలన ప్రతిమనిషికి విద్య వైద్యం ఉచితం భారతదేశ మొత్తం సంపూర్ణ మద్యపాన నిషేధం మతసామరస్యాన్ని పాటిస్తూ గోవును జాతీయ ప్రాణిగా ప్రకటించడం మానవసేవే మాధవసేవ స్థానిక సమస్యల పరిష్కారమేలక్ష్యంగా ముందుకు వెళుతున్నట్లు తెలిపారు.,ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో జీవించలన్నదే ఐపిసి లక్ష్యం అన్నారు. నేడు తెలంగాణా రాష్ట్రము లో మద్యపానం వల్ల ఎన్నో కుటుంబాలు నష్టపోతున్నట్లుముఖ్యంగా యువత చెడు మార్గాన వెళుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు వీటికి పరిష్కారం సంపూర్ణ మద్యపాన నిషేధం మే అని తెలిపారు

## గనుల శాఖ అధికారిణి దారుణ హత్య

**బెంగళూరు** కర్ణాటక రాష్ట్రంలో గనుల శాఖ అధికారిణా దారు ణ హత్య కలకలం రేపింది. బెంగళూరులోని సుబ్రహ్మణ్యపుర పోలీసుస్టేషన్ పరిధిలోని దొడ్డకల్లసంద్ర గోకుల అపార్టుమెంట్లోని నివాసంలోనే గనుల శాఖ డిప్యూటీ డైరెక్టర్ కేఎస్ ప్రతిమ హత్యకు గురయ్యారు. భర్త, కుమారుడు తీర్థహళ్లిలోనే నివసిస్తుండగా ఆమె ఒక్కరే బెంగళూరులో ఉంటున్నారు. రాత్రి 8 గంటలకు కారు డ్రైవర్ అపార్ట్మెంట్లో ప్రతిమను వదిలివెళ్లాడు. ఆ తర్వాత హంతకులు దారుణానికి పాల్పడి ఉంటారని తెలుస్తోంది.

ఓ పెళ్లికి వెళ్లాల్సి ఉండగా రాత్రి పలుమార్లు ఫోన్ చేసినా తీయలేదని, ఉదయం ఫోన్ చేసినా స్పందించకపోవడంతో అపార్ట్మెంట్లోని వారికి చెప్పగా వారు పరిశీలిస్తే హత్య విషయం తెలిసిందన్నారు. బెంగళూరు నగర జిల్లా హుణసేమారేనహళ్లి గ్రామంలో అనుమతుల్లేని గనుల తవ్వకాలను ఆమె నిలిపివేసినట్టు తెలుస్తోంది. క్వారీలు నిలిపివేసినందుకే హత్యకు పాల్పడి ఉంటారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కాగా.. గనులశాఖ అధికారిణి హత్యపై సమగ్ర దర్యాప్తునకు ఆదేశించినట్టు సీఎం సిద్దరామయ్య తెలిపారు.

# ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్

**- యువతకు కేటీఆర్ కీలక హామీలు**

**- ఎల్లారెడ్డిపేట సభలో కేటీఆర్ స్టెప్పులు**

**- దేక్ లేంగే పాటకు స్టెప్పులేసిన కేటీఆర్**

**- కేటీఆర్ డ్యాన్స్‌తో కార్యకర్తల్లో జోష్**

ఎల్లారెడ్డిపేట (ప్రశ్న న్యూస్) బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తే ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామన్నారు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్. సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేటలో నిర్వహించిన బీఆర్ఎస్ యువ ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి కేటీఆర్ మాట్లాడారు. ఈ సందర్భంగా కాంగ్రెస్, బీజేపీలపై విమర్శలు గుప్పించారు. ఒక్క ఛాన్స్ ఇవ్వాలని కాంగ్రెస్ నేతలు అడుగుతున్నారని, గతంలో 11 ఛాన్సులు ఇస్తే రాష్ట్రానికి ఆ పార్టీ ఏం చేసిందని ప్రశ్నించారు. కాంగ్రెస్ హయాంలో 24 గంటల విద్యుత్ ఎందుకివ్వలేదని కేటీఆర్ నిలదీశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో చీకట్లు అలుముకుంటాయన్నారు. ఎన్నికల తర్వాత కేసీఆర్ బీమా అమలు చేసుకుందామన్నారు. తెల్లకార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ రూ. 5 లక్షల బీమా ఇవ్వబోతున్నట్లు చెప్పారు. కేసీఆర్‌ను ఓడించేందుకు ఢిల్లీ నుంచి చాలా మంది వస్తున్నారని సింహం మాత్రం సింగిల్‌గానే వస్తుందని బీఆర్ఎస్ గురించి చెప్పారు. కాంగ్రెస్ నేతలు ఏ నిర్ణయాలు తీసుకోవాలన్నా ఢిల్లీ నేతలపైనే ఆధారపడతారన్నారు కేటీఆర్. ఎన్నికలు రాగానే పొలిటికల్ టూరిస్టులు అనేక మంది వస్తారని ఏవేవో చెబుతారన్నారు. ప్రజలు ఆగం కావొద్దన్నారు. దొరల తెలంగాణ కావాలా? ప్రజల తెలంగాణ కావాలా? అని రాహుల్ గాంధీ అడుగుతున్నారని ఆయనకు నేను చెప్పేది ఒకటే దొరలు ఎవరో తెలంగాణ ప్రజలు ఇప్పటికే తెలుసుకున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. ప్రజలే రాహుల్ కు సరైన సమాధానం చెబుతారన్నారు. టీఎస్‌పీఎస్సీలో కొన్ని తప్పులు జరిగిన మాట వాస్తవమేనని లోపాలను ఖచ్చితంగా ప్రక్షాళన చేస్తామని కేటీఆర్ అన్నారు. ప్రతి సంవత్సరం జాబ్ కాలెండర్ విడుదల చేస్తామని చెప్పారు. గత ఐదేళ్లలో 2.30 లక్షలకుపైగా ఉద్యోగాలకు నోటిఫికేసన్లు ఇచ్చామని తెలిపారు. ఇందులో లక్షా 60 వేలకుపైగా ఉద్యోగాలను భర్తీ చేసినట్లు తెలిపారు. ప్రతి జిల్లాలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు ఏర్పాటు చేస్తామని కేటీఆర్ హామి ఇచ్చారు. యువ ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి కేటీఆర్.. పెద్ద ఎత్తున హాజరైన యువతలో ఊపును తీసుకొచ్చేలా చేశారు. ఈ



సందర్భంగా మంత్రి కేటీఆర్ స్టేజిపై కలిసి డ్యాన్స్ చేశారు. పార్టీ కార్యకర్తలు, యువకులతో కలిసి కాసేపు డ్యాన్స్ చేశారు. చేతులు పైకి ఊపుతూ ఉత్సాహంగా చిందేయడంతో యువత అంతా పెద్ద ఎత్తున కేకలు వేస్తూ మద్దతు ప్రకటించారు.

## మహిళల సంరక్షణకు

# ప్రథమ ప్రాధాన్యత

**- ఇంటింటా ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేస్తం**

**- ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**

**- బిజెపి, బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లో చేరిన 150 మంది మహిళలు**

**జగిత్యాల** మహిళల సంరక్షణ కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతుందని అన్నారు.జగిత్యాల మున్సిపల్ పరిధిలోని 10 వార్డు లింగంపేటలో సోమవార బీఆర్ఎస్, బిజెపి కి చెందిన 150 మంచి మహిళలు కాంగ్రెస్ సీనియర్ నాయకులు తుర్క రాజిరెడ్డి ఆధ్వర్యంలో జీవన్ రెడ్డి సమక్ష్మలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు విజయ లక్ష్మి దేవేందర్ రెడ్డి కాంగ్రెస్ లో చేరిన మహిళలకు కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాలు ఇంటింటా అమలు చేస్తామని అన్నారు. మహిళాల సంరక్షణ కోసం చర్యలు చేపడుతామని అన్నారు. వయసుతో నిమిత్తం లేకుండా పెళ్లి అయిన ప్రతి ఆడబిడ్డకు ప్రతి నెలా రు.2500 అందజేస్తామని, కళ్యాణ లక్ష్మి 1 లక్ష నగదు తో పాటు పెళ్లి కుతురుకు తులం బంగారం కానుకగా ఇస్తామన్నారు.మహిళలకోసం సిలిండర్ 500 లకే అందిస్తామన్నారు. గ్రామాల్లోని బెల్ట్ షాపులను మూసివేస్తమని అన్నారు. రెషనకార్డు దారులకుతొమ్మిది రకాల వస్తువులు ఇస్తామన్నారు. రేషన్ కార్డులు నిరంతరం ఇస్తానన్నారు. ఇల్లు లేని నిరుపేదలకు రు 5 లక్షలు ఇంటి నిర్మనానికి అందిస్తామన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు ఇంటింటా ప్రచారం చేయాలని కార్యకర్తలు, నాయకులకు జీవన్ రెడ్డి పిలుపునిచ్చారు.మహిళలు కాంగ్రెస్ కు మద్దతు తెలుపాలని, రాబోయే ఎన్నికల్లో ఓటు వేసి ఆశీర్వదించాలని జీవన్ రెడ్డి కోరారు.

## ఆమన్ గల్ జాతీయ రహదారిలో రేషన్ రవాణా లారీని ఆకస్మికంగా తనిఖీ

**రంగా రెడ్డి :** గిడ్డంగి నుంచి చౌక దుకాణాల కు రేషన్ చెర వేసే రవాణా లో పారదర్శకత కు ప్రధమ ప్రాధాన్యం అని పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్ మెంట్ డిప్యూటీ తాశిల్దార్ మాచన రఘునందన్ స్పష్టం చేశారు సోమవారం నాడు ఆయన ఆమన్ గల్ జాతీయ రహదారి లో రేషన్ రవాణా లారీని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా రఘునందన్ మాట్లాడుతూ..గోడౌన్ నుంచి రేషన్ దుకాణాలకు బియ్యం చేరవేసే లారీలు జీ పి ఎస్ సాంకేతిక తో అనుసంధానం చేయబడి ఉంటాయన్నారు.ఆయా లారీల కదలికల పై ఎప్పటికప్పుడు నిఘా ఉంటుందన్నారు.అంతేగాక గుత్తేదారు కూడా అనుమతించిన వాహనాలను మాత్రమే రవాణా కు ఉపయోగించాలన్న నిబంధన ఉందన్నారు.చౌక దుకాణాల కు ప్రజా పంపిణి బియ్యం సకాలం లో చేరేలా చర్యలు చేపడుతున్నట్టు వివరించారు.

# రాష్ట్రంలో ప్రధాన పార్టీల పరిస్థితేంటి.?

**- వ్యూహ ప్రతివ్యూహాలలో తలమునకలైన ప్రధాన పార్టీలు - ముగింపు దశలో అభ్యర్థుల ప్రకటనలు**

**- ప్రచారంలో భాగంగా భారీ సభల ఏర్పాటులో ప్రధాన పార్టీలు - మంగళవారం ఎల్ బీ స్టేడియంలోజరిగే బీసీ ఆత్మ గౌరవ సభలో పాల్గొననున్న ప్రధాని నరేంద్ర మోడీ - బీజేపిని గెలిపిస్తే సీయంగా బీసీ అభ్యర్థి ప్రకటన.**

**- ఈనెల 10 కామారెడ్డిలో జరగనున్న కాంగ్రెస్ భారీ సభలో బీసీ డిక్లరేషన్.**

**- 119 నియోజక వర్గాలలో క్యాడర్ జోష్ పెంచేందుకు తీవ్రంగా శ్రమిస్తున్న కేటీఅర్, హరీష్ రావ్. త్వరలో హైదరాబాద్ లో భారీ బహిరంగ సభ.- ఈ నెల 28 న గజ్వల్ సభతో ముగియనున్న కేసీఅర్ ఎన్నికల ప్రచారం.**

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ప్రధాన పార్టీలైన బీఆర్ఎస్ ,కాంగ్రెస్, బీజేపి లు స్పీడ్ పెంచాయి. ఇప్పటికే కొన్ని నియోజక వర్గాలు మినహా అభ్యర్థుల ప్రకటనను పూర్తి చేశాయి. ఇక ఎన్నికల ప్రచారంపైనే ప్రధానంగా దృష్టి సారించాయి. ప్రస్తుతం నామినేషన్ల ప్రక్రియ మొదలైంది. మిగిలి ఉన్న స్థానాలకు అభ్యర్థులను ప్రకటించి పూర్తి స్థాయిలో ఎన్నికల ప్రచారంపై దృష్టి సారించేందుకు అయా రాజకీయ పార్టీలన్నీ సిద్ధమవుతున్నాయి. ఈ మేరకు మూడు ప్రధాన పార్టీలు కాంగ్రెస్, బీజేపీ, బీఅర్ఎస్ లు భారీగా సభలు సమావేశాలు నిర్వహించేందుకు ఏర్పాట్లలో స్పీడ్ పెంచాయి. ఇప్పటికే కొన్ని నియోజక వర్గాలు మినహా అభ్యర్థుల ప్రకటనను పూర్తిచేసుకోగా,

ఇక ఎన్నికల ప్రచారం పైనే ప్రధానంగా దృష్టి సారించాయి. ప్రస్తుతం నామినేషన్ల ప్రక్రియ మొదలు కాగా.మిగిలి ఉన్న స్థానాలకు అభ్యర్థులను ప్రకటించి పూర్తి స్థాయిలో ఎన్నికల ప్రచారంపై దృష్టి సారించేందుకు అయా రాజకీయ పార్టీలన్నీ సిద్ధమవుతున్నాయి.




**- బీజేపి**

బీజేపి విషయానికి వస్తే నేడు హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో బీసీ ఆత్మగౌరవ సభను నిర్వహించేందుకు భారీగా ఏర్పాట్లు చేసింది. ఈ సభకు ప్రధాని నరేంద్ర మోది హాజరు కాబోతుండడంతో భారీగా ఏర్పాట్లు చేశారు. ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో సాయంత్రం 5:30 గంటలకు బేగంపేట విమానాశ్రయానికి ప్రధాని నరేంద్ర మోధీ చేరుకుంటారు.అక్కడి నుండి నేరుగా ఎల్బీ స్టేడియం కు వెళ్లి బహిరంగ సభకు హాజరవుతారు. ఈ సభను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో లక్ష మందిని ఈ సభకు తరలించేందుకు ఏర్పాట్లు చేస్తుంది. సభ ఏర్పాట్లను ఆ పార్టీ ప్రతినిధుల బృందం ఎప్పటికప్పుడు పరిశీలిస్తుంది .బీసీ నినాధాన్ని గట్టిగా వినిపిస్తున్న బీజేపి తాము తెలంగాణలో అధికారంలోకి వస్తే బీసీని ముఖ్యమంత్రి గా చేస్తామని ఇప్పటికే ప్రకటించింది.

**- కాంగ్రెస్**

కాంగ్రెస్ కూడా బీజేపి, బీఆర్ఎస్ లకు దీటుగా భారీగా ఎన్నికల ప్రచారానికి ప్లాన్ చేసుకుంది. ఈనెల 9న ముస్లిం మైనారిటీ డిక్లరేషన్ ను ప్రకటించేందుకు ఏర్పాట్లు చేసుకుంటుంది. హైదరాబాద్ లేదా నిజామాబాద్ లో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి పార్టీ సీనియర్ నేత సల్మాన్ కుర్షిద్ తో మైనారిటీ డిక్లరేషన్ విడుదల చేయాలని కాంగ్రెస్ఓ భావిస్తుంది. అలాగే ఈనెల 10న కామారెడ్డిలో సభ ఏర్పాటు చేసి బీసీ డిక్లరేషన్ ప్రకటించాలని నిర్ణయించుకుంది. కామారెడ్డి సభకు కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధ రామయ్య హాజరు కానున్నట్లు ఆ పార్టీ వర్గాలు పేర్కొన్నాయి

**- బీఆర్ఎస్**

మూడోసారి హ్యాట్రిక్ విజన్ సొంతం చేసుకోవాలని పట్టుదలతో ఉన్న తెలంగాణ అధికార పార్టీ బీఆర్ఎస్ దానికి తగ్గట్టుగానే ఏర్పాట్లు చేసుకుంటున్నారు. సీఎం కేసీఆర్ ఈనెల తొమ్మిది వరకు రెండో విడత ఎన్నికల ప్రచారంలో భాగంగా మరో 10 నియోజక వర్గాల్లో పర్యటించరున్నారు. అలాగే ఈ నెల 13 నుంచి 28 వరకు మూడో విడత ప్రచారంలో భాగంగా 16 రోజులు పాటు 54 ప్రజా ఆశీర్వాద సభల్లో పాల్గొంటారు. ఈనెల 25న హైదరాబాద్ లో భారీ బహిరంగ సభ నిర్వహణకు బీఆర్ఎస్ పార్టీ ఏర్పాట్లు చేస్తుంది. 28న గజ్వేల్ నియోజక వర్గంలో జరిగే ప్రజా ఆశీర్వాద సభతో కేసీఆర్ ఎన్నికల ప్రచారం ముగుస్తుంది. ఇప్పటికే తెలంగాణలో కొన్ని కీలక నియోజక వర్గాల్లో కేటీఆర్ హరీష్ రావు పర్యటిస్తున్నారు. మొత్తం 119 నియోజక వర్గాలను పర్యటించేందుకు పార్టీ శ్రేణుల్లో జోష్ పెంచేందుకు ఈ ఇద్దరు నాయకులకు కేసీఆర్ బాధ్యతలు అప్పగించారు. మరి ముందు ముందు ఎవరి వ్యూహాలు ఫలించేనో వేచి చూడాల్సిందే.

# ముఖ్యమంత్రి పర్యటనను... విజయవంతం చేయండి

**- జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు**

**- నవంబర్ 9, 10న జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటించే అవకాశం**

**- అధికారికంగా "మినిట్ టూ మినిట్" రావాల్సి ఉంది.**

**కడప, నవంబర్ 06 :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఈ నెల 9, 10న రెండు రోజుల పాటు జిల్లాలో పర్యటించే అవకాశం ఉంది. అయితే ఇంకా అధికారికంగా మినిట్ టు మినిట్ అందాల్సి ఉందన్నారు. ఈ సందర్భంగా అధికారులందరు సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని.. జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు జిల్లా అధికారులను ఆదేశించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు రానున్న సందర్భంగా సోమవారం కలెక్టరేట్ లోని బోర్డ్ రూమ్ లో ముందస్తు ఏర్పాట్లపై.. ఎస్పీ సిద్దార్థ్ కౌశల్, జేసి జి.గణేష్ కుమార్, నగర కమిషనర్ జి.ఎస్.ఎస్. ప్రవీణ్ చంద్, ట్రైనీ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, డిఎఫ్ఓ సందీప్ రెడ్డి, డిఆర్వో గంగాధర్ గౌడ్, పాడ ఓఎస్డి అనిల్ కుమార్ రెడ్డి.. లతో కలిసి జిల్లా అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు.

## ఎన్నికలు ప్రశాంతంగా

**నిర్వహణకు రాజకీయ పార్టీలు జిల్లా యంత్రాంగానికి సహకరించాలి**

**జగిత్యాల** ఎన్నికలు సజావుగా, ప్రశాంతంగా నిర్వహణకు రాజకీయ పార్టీలు జిల్లా యంత్రాంగానికి సహకరించాలని ఎన్నికల వ్యయ పరిశీలకులు షీల్ ఆశిష్ అన్నారు. సోమవారం రోజున కలెక్టరేట్ లోని మీటింగ్ హాల్ లో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్, అదనపు కలెక్టర్ లతో కలిసి రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బాధ్యతతో ఎన్నికలు నిర్వహించవలసి ఉంటుందని,ఎన్నికలకు సంబంధించిన రూల్స్, నిబంధనలు ప్రతీ ఒక్కరు చదవాలని, ప్రతీ విషయం తెలుసుకోవలసి ఉండాలని తెలిపారు. పోటీ చేసే అభ్యర్థి 40 లక్షలకు మించి ఖర్చు చేయకూడదని, అంతకంటే మించితే డిస్ క్వాలిఫై అవడం జరుగుతుందని తెలిపారు. సి విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదులు చేయవచ్చని అన్నారు. ఏమైనా ఫిర్యాదులు ఉంటే 7780137501 లేదా వలీజూవనిటతిబిబీతీవ నీఎబవతీలవతీ.తీజీణబితిజీశ్రీఏణఎజీతిశ్రీ.ఇనీఎ కు బివశ్రీతిఎజీజూజీ తెలియచేయ వచ్చని తెలిపారు.

# భూ కబ్జాదారుడు మల్లారెడ్డిని ఓడించండి

- మా వెంచర్లు తప్పుడు పేపర్లతో కబ్జా చేశారు - మేడ్చల్ నియోజకవర్గంలో వేల ఎకరాలు కబ్జా చేసిన మంత్రి మల్లారెడ్డి
- ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి వెళ్లిన చర్యలు తీసుకోలేని వైనం - జర్నలిస్టు సవాల్ కు పారిపోయిన మంత్రి మల్లారెడ్డి




మేడ్చల్ (ప్రశ్న న్యూస్) మేడ్చల్ మండలం మైసమ్మ గూడ లోని సర్వే నెం 648/1 , 650, 650/2 లో అప్పటి గుండ్లపోచంపల్లి గ్రామ పంచాయతీ లో 1989 లో అనుమతులు పొందిన శ్రీ మల్లికార్జున నగర్ లే ఔట్ సుమారు 366 మందితో ప్రతి ఒక్కరికి 200 గజాలతో శ్రీ మల్లికార్జున నగర్ లే ఔట్ ఏర్పాటు అయ్యింది.మద్దుల శ్రీనివాస్ రెడ్డి అనే వ్యక్తి 2020 సం" లో నకిలీ దస్తావేజుల తో మల్లారెడ్డి విద్యాసంస్థలకు తమ స్థలం ను అమ్మారని కబ్జా దారులు ఆరోపిస్తున్నారు.శ్రీ మల్లికార్జున నగర్ వెంచర్ నిర్వాహకులు నర్సింహ రాజు మద్దుల శ్రీనివాస్ రెడ్డి ని అడగగా ఈ స్థలం నాదనీ ధరణి పోర్టల్ నా పేరు ఉంది అని అన్నారు.సోమాజీగూడ ప్రస్ కబ్ల్ లో శనివారం జరిగిన మీట్ ది ప్రెస్ లో భూ కబ్జాలను ఖండచిన మంత్రి మల్లారెడ్డి ఆ సమావేశం లో మీ మల్లారెడ్డి యూనివర్సిటీ ప్రక్కన స్థలం కబ్జా చేశారని మీ అబ్బాయి మహేందర్ రెడ్డి పేరున ఎలా వచ్చిందో తెలుపగరని నిలదీసిన భాధితులుదానికి మల్లారెడ్డి స్పందిస్తూ నేను ఒక్క గుంట కూడ కబ్జా చేయలేదనీ నిరూపించాలని మంత్రి మల్లారెడ్డి సవాల్ చేశారు అప్పుడే మైసమ్మ గూడ లో తన యూనివర్సిటీ కి విలేఖరుల తో కలసి వస్తే నేను నా నిజాయితీ నిరుపిస్తామని ప్రతి సవాల్ విసిరిన మల్లారెడ్డి.సోమవారం విలేఖరుల సమావేశం కు గైహాజరైన మంత్రి మల్లారెడ్డి తాను భూ కబ్జా చేశాడు. కాబట్టే మంత్రి కానీ వారి ప్రతినిధులు కాని



రాలేదని శ్రీ మల్లికార్జున నగర్ ,భూ భాదిత సంఘం నాయకులు ఆరోపించారు. మంత్రి మల్లారెడ్డి కబ్జాల పర్వం వేల ఎకరాలు కబ్జాలు చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ చోద్యం చూస్తున్నరని కనికరం లేకుండా వందల ఎకరాలకు నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి మరి రైతుబంధు అందుకుంటున్నరని ఆనరు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి తమ భూమిని అక్రమంగా లాక్కుని,వారి కుటుంబ సభ్యుల పై తప్పుడు



రిజిస్ట్రేషన్ చేసుకున్నాడని బదీతులు ఆరోపించారు. మల్లారెడ్డి యూనివర్సిటీ(మైసమ్మ గూడ) సమీపంలో గల స్థలంలో బాధితులు నిరసన తెలిపారు. మంత్రి చేసిన అక్రమ కబ్జాలు ఎక్కడ బయటపడతాయోనని ముఖం చాటేసాడని బాధితులు ఆరోపిస్తున్నారు. యజమానుల కు సరైన సమాధానం చెప్పేందుకు రాకపోగా,ఫోన్ చేస్తే స్పందిచట్లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంజీవరావు సురేందర్ రెడ్డి దుషంత్ రెడ్డి ప్రవీణ్ రెడ్డి అరుణ్ రవు గంగరాజు అనే వ్యక్తులను రౌడీ లతో కబ్జా చేయడానికి పంపుతున్నారని బాధితులు బోరుమంటున్నారు. ప్రభుత్వం తమ స్థలాన్ని కబ్జా ల నుండి కాపాడాలని,లేని పక్షంలో ప్రభుత్వ కార్యాలయాలను ముట్టడిస్తామని బాధితులు హెచ్చరించారు

# యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో అధికారుల చేతివాటం

- అవార్డు గుడికి అవినీతి మరక - అవినీతి అక్రమాలలో రాజ్యమేలుతున్న హెూంగార్డులు
- ఏసీ గదులలో సేదతీరుతున్న అధికారులు - అధికారుల సిబ్బంది తీరుపై భక్తుల ఆగ్రహం
- ఈవోను తొలగించాలంటూ డిమాండ్





యాదగిరిగుట్ట (ప్రశ్న న్యూస్) ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఒక ప్రత్యేకమైన, ఆహ్లాదకరమైన ప్రదేశము. ఈ దేవాలయంలో ప్రతిరోజూ సగటున 5 వేల నుంచి 8 వేల మంది యాత్రికులు తమ పూజలు, కళ్యాణలు, అభిషేకాలు మొదలైన వాటి కోసం భారీగా వెళుతుంటారు. వారాంతాలు, సెలవులు, పండుగలలో జనసంఖ్య గణనీయంగా పెరుగుతోంది. కొండ క్రింది నుండి కొండమీదకి వెళ్లే కార్లకు 500 రూపాయల చొప్పున రసీదు ఇవ్వాల్సిందే కానీ, మళ్లీ తీసుకోకూడదు. ఇక్కడ పనిచేస్తున్న దేవస్థాన సిబ్బంది మాత్రం టికెట్ ఇచ్చిన తర్వాత కొండమీదికి వెళ్లి కిందికి వచ్చే కార్ల దగ్గర తిరిగి టికెట్ తీసుకొని మళ్లీ తిరిగి దర్జాగా అమ్ముకుంటున్నారు.అది గమనించిన దేవస్థాన అధికారులు ఎంక్వయిరీ చేయగా అది నిజమని తేలింది. ఎంక్వయిరిలో నిజం అని తేలిన తర్వాత అక్కడ పనిచేస్తున్న రికార్డ్ అసిస్టెంట్ వైకుంఠం యాదగిరిని సస్పెండ్ చేసిన ఆలయ ఈవో. ఈ వ్యవహారంలో సంబంధం ఉన్న కెనరా బ్యాంక్ కాంట్రాక్ట్ సిబ్బంది ఇద్దరు హెూంగార్డ్ లను, నరసింహ కూడా ఈవో సస్పెండ్ చేశారు.

## అవార్డు గుడికి అవినీతి మరక..

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానానికి ఆధ్యాత్మిక హరిత పుణ్యక్షేత్రం (గ్రీన్ ప్లేస్ ఆఫ్ వర్షిప్) అనే అవార్డు దక్కింది. ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ 2022-25 సంవత్సరాలకు గాను ఈ అవార్డు కోసం యాదాద్రిని ఎంపిక చేసింది. స్వయం పాలనలో తెలంగాణ దేవాలయాలకు జాతీయ, అంతర్జాతీయ అవార్డులు దక్కడం భారతదేశ సాంస్కృతిక, ఆధ్యాత్మిక వారసత్వానికి దక్కిన గౌరవమని కేసీఆర్ అన్నారు. ప్రజల మనోభావాలను, మత సాంప్రదాయాలను గౌరవిస్తూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన యాదగిరిగుట్ట పునర్నిర్మాణం, భారతీయ ఆధ్యాత్మిక పునరుజ్జీవన వైభవానికి నిదర్శనంగా నిలిచిందని తెలిపారు. యాదాద్రి ఆలయ పవిత్రతకు, ప్రాశస్త్యానికి భంగం కలగకుండా తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఆధునీకరణ పనులకు లభించిన అరుదైన గౌరవం దక్కిందని అందరూ భావిస్తుంటే, అవార్డు గుడికి అవినీతి మరకలు అంటుతున్నాయని భక్తులు విస్మయానికి గురి అవుతున్నారు. టెంపుల్ అధికారులు ఇష్టారాజ్యంగా టికెట్ల ధరలు పెంచి భక్తుల నడ్డి విరుస్తున్నారని తెలంగాణలో ప్రముఖ పుణ్యక్షేత్రం అయినా ఈ దేవాలయంలో అభివృద్ధి చేసిన తరువాత సాధారణ భక్తులకు అందకుండా రేట్లు విపరీతంగా పెంచారని దానికి తోడు భక్తులకు సరైన సౌకర్యాలు లేవని దీనితోపాటు ఇప్పుడు సిబ్బంది దోపిడీ జరగడం బాధాకరమని దీనిపై వెంటనే ఈవోను తొలగించాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు.




# కామారెడ్డిలో ఎమ్మెల్యే అభ్యర్థిగా

## నామినేషన్ వేసిన బరిగెల శివ



**కామారెడ్డి(ప్రశ్న న్యూస్)** భారత రాజ్యాంగ స్ఫూర్తి ప్రదాత బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని పట్టుకొని ముఖ్యమంత్రి కెసిఆర్ పై కామారెడ్డిలో ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేసిన బరిగెల శివ సీనియర్ జర్నలిస్ట్ జై భీమ్ సంస్థల ఫౌండర్ చైర్మన్. అంబేద్కర్ ఆశయాలకు వారసుడుగా దశాబ్ది కాలంగా అకుంఠిత దీక్షతో అహర్నిశలు ప్రజక్షేమం కోసం పాటుపడుతున్న జై భీమ్ సంస్థల ఫౌండర్ చైర్మన్ బరిగెల శివ కామారెడ్డి నుండి సీఎం కెసిఆర్ పై ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జై భీమ్ సంస్థల ఫౌండర్ చైర్మన్ బరిగెల శివ మాట్లాడుతూ నవసమాజ నిర్మాణం కోసం పాటుపడుతూ ప్రజల్లో చెడును త్రుంచి మంచికి పెంచడానికి అంబేద్కర్ వారసుడుగా వస్తున్నానని అందరూ అభిమానించే మీ బరిగెల శివను ఆదరించాలని ప్రజలను కోరారు.

## శ్రీశైల దేవస్థానానికి వాహనం విరాళం



**శ్రీశైలం (ప్రశ్న న్యూస్)** దేవస్థానానికి ఉదయ్ కుమార్ రెడ్డి, తిరుపతి వారు ఎం.జి. ఆస్టార్ వాహనాన్ని విరాళంగా అందజేశారు.ఈ ఉదయం గంగాధర మండపం వద్ద దాతలు ఈ వాహనాన్ని దేవస్థానం కార్యనిర్వహణాధికారి డి. పెద్దిరాజు కు ఈ వాహనాన్ని అందజేయడం జరిగింది. ఈ వాహనం విలువ సుమారు రూ.15,00,000/-లు అని దాతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్వామివారి ఆలయ ప్రధాన అర్చకులు శివప్రసాద్ స్వామి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు రామకృష్ణ, ఆలయ విభాగ సహాయ కార్యనిర్వహణాధికారి ఐఎన్ వి .మోహన్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాంతరం దాతలకు స్వామిఅమ్మవార్ల శేషవస్త్రాలు, లడ్డూ ప్రసాదాలను అందజేయబడ్డాయి.

# డబ్బు, కమీషన్ల కోసమే మేడిగడ్డ ప్రాజెక్టును కట్టారు

- డబ్బు, కమీషన్ల కోసమే మేడిగడ్డ ప్రాజెక్టును కట్టారు
- తొందరగా పూర్తి చేయడం వల్లనే ఇలాంటి పరిస్థితి
- టీజేఎస్ అధ్యక్షుడు కోదండరాం విమర్శ



**జయశంకర్ (ప్రశ్న న్యూస్)** : రాష్ట ప్రభుత్వం మేడిగడ్డ ప్రాజెక్టును డబ్బు, కమీషన్ల కోసం తొందరగా పూర్తి చేయడం వల్లనే ఇలాంటి పరిస్థితి ఏర్పడిందని టీజేఎస్ అధ్యక్షుడు కోదండరాం విమర్శించారు. అందుకే బీఆర్ఎస్‌ను ఓడించి ప్రజాస్వామ్య తెలంగాణను ఏర్పాటు చేసేందుకే కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇస్తున్నామని తెలిపారు. బీఆర్ఎస్‌ను ఓడించకపోతే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం కాదని.. ఓడించగలిగితేనే భవిష్యత్‌లో పురోగతినే ఉంటుందని కోదండరాం అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని మేడిగడ్డ బ్యారేజీని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కోదండరాం మాట్లాడుతూ.. మేడిగడ్డ బ్యారేజీ గురించి నిపుణుల కమిటీలు చెప్పిన విషయాలు తప్పని చెప్పే రాష్ట్ర ప్రభుత్వం.. అసలు జరిగిన విషయం చెప్పక పోవడమే చోద్యంగా ఉందన్నారు. చిత్తశుద్ధి ఉంటే వెంటనే శ్వేతపత్రం విడుదల చేయాలని కోదండరాం డిమాండ్ చేశారు. మేడిగడ్డ బ్యారేజీని పరిశీలించినపుడు.. 7వ బ్లాక్‌లో 20 పియర్, బ్రిడ్జ్ కుంగిపోయి గేట్ వంగి పోయి కనబడినట్లు తెలిపారు. బ్లాక్ మొత్తం 10 మీటర్ల లోతు నుంచి బేస్ ఏర్పాటు చేసి పియర్లు నిర్మించారని, దానివల్ల మొత్తం బ్లాక్ కొత్తగా నిర్మాణం చేపట్టవలసి వస్తుందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ నిపుణులు ఏమీ చూడకుండానే నష్టం వాటిల్లిందని చెప్పారని బ్రిడ్జ్‌కు ఉన్న రెండు పలకల మధ్య ఏర్పడిన ఖాళీ స్థలం నుంచి చూస్తే ఏం తెలుస్తుందని అధికారులు అనండం సరికాదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు కట్టిన ప్రాజెక్టులు, డ్యామ్‌లు పటిష్ఠంగా ఉన్నాయని.. కానీ నాలుగేళ్లకే మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోయిందని పేర్కొన్నారు. రూ.లక్షల కోట్ల ప్రజాధనం వృధా చేసిన కారకులు ఎవరో గుర్తించి శిక్షించాలని.. నిపుణులతో కూడిన జ్యూడీషియరి కమిటీని ఏర్పాటు చేసి విచారణ చేపట్టాలని కోదండరాం డిమాండ్ చేశారు. తెలంగాణలో బీఅర్ఎస్ నిరంకుశ పాలన అంతం కావడానికి తెలంగాణ జన సమితి కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వడం జరిగిందని కోదండరాం తెలిపారు. కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తున్న క్రమంలో ఆ పార్టీకి తమ తరఫున 6 ప్రతిపాదనలు ప్రతిపాదించామని అన్నారు. అందుకు ఆ పార్టీ ఒప్పుకుందని చెప్పారు. విద్య, వైద్యం ఉచితంగా ఇవ్వాలిఉపాధి ఉద్యోగ కల్పన జరగాలి.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588